


## రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 23, మే 2025 16 పేజీలు

# హనుమాన్ మాలధారులతో కిక్కిరిసిన.. భద్రగిరి





గోదావరి నదీ వద్ద భారీ సంఖ్యలో భక్తుల పుణ్యస్నానాలు

16 లో..

-ప్రత్యేక ఏర్పాట్లు గావించిన దేవస్థాన యంత్రాంగం
-మనోహరంగా రామయ్య కల్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు జరిగాయి.




16 లో..

# ఎట్టకేలకు పంచాయతీ పెండింగ్ బిల్లులకు.. మోక్షం

ఆగస్టు 2024 వరకు మాత్రమే నిధులు విడుదల

రెండున్నర సంవత్సరాల తర్వాత రూ.153 కోట్లు రిలీజ్

పంచాయతీ ఎన్నికల ముందు బిల్లుల చెల్లింపుపై కాంగ్రెస్ దృష్టి

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

పంచాయతీ ఎన్నికల ముందు పంచాయతీల పెండింగ్ బిల్లులపై కాంగ్రెస్ సర్కారు దృష్టి సారించింది... సుమారు రెండున్నర సంవత్సరాల తర్వాత పెండింగ్ బిల్లులను విడుదల చేసింది.... అది కూడా ఆగస్టు 2024 వరకు ఉన్న బిల్లులను మాత్రమే చెల్లించేందుకు సిద్ధమైంది... రూ153 కోట్లు గురువారం విడుదల చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది... 9,990 బిల్లులు ఒకేరోజు క్లియర్ చేసినట్లు ప్రకటించారు... అయితే ఇదంతా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన నిధుల ముచ్చట ... మన ఉమ్మడి జిల్లా విషయానికి వస్తే సుమారు 12 కోట్లు పై చిలుకు వరకు వచ్చినట్లు సమాచారం.



2 లో..

# శరణమా..? మరణమేనా?

-మావోయిస్టు ఉద్యమానికి చీకటి రోజులు

-దళపతిని కోల్పోయి మరింత దిగాలు

- ఇక చర్చల ప్రశక్తి లేనట్లే...

-ప్రతిదాడులకు వ్యూహాలు..

-ఆకస్మిక దాడులు జరిగే అవకాశం

-అప్రమత్తత అనివార్యం అంటూ కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికలు

-ఎన్‌కౌంటర్ మృతుల గుర్తింపు ప్రక్రియ పూర్తి

## అంతర్మధనంలో మావోయిస్టు పార్టీ

చర్ల, ( ప్రభాతవార్త )

మావోయిస్టు పార్టీకి దిశానిర్దేశం చేసే పెద్ద దిక్కును కోల్పోవడంతో విషాదంలో మునిగిన కేడర్ కు ఒక వైపు ధైర్యం నూరిపోస్తూ అదును చూసి దాడులు చేసి ప్రతికారం తీర్చుకునే ఆలోచనలో మావోయిస్టు పార్టీ ఉన్నారా..? అంటే అవుననే సమాదానం వినిపిస్తుంది.మావోలకు మరణం తప్ప శరణం అనే మాటే లేదని తాజా ఎన్ కౌంటర్ సందర్భంగా కేంద్రం సుస్పష్టం చేసింది.దీంతో ఇక చర్చల ప్రశక్తే లేదని ఉదాసీనంగా ఉంటే నాలుగు దశాబ్ధాల ఉద్యమానికి నీలినీడలు కమ్ముకొనున్నాయని ఇక ఉపేక్షించ కుండా అదును చూసి ఆచిచూసి తాడోపేడో తేల్చుకోనున్నరా మావోల అలోచన విధానం అంతుపట్టని విధంగా ఉంది.

## శరణమా....
## మరణమేనా..?

### (మొదటి పేజీ తరువాయి..)

మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంభాల కేశవరావు మృతిని జీర్ణించుకోలేని మావోలు ప్రతి దాడులకు దిగే ఆస్కారం ఉందని ప్రధాని మోడినే బలగాలు అప్రమత్తం గా ఉండాలని సూచించడంతో పాటు కేంద్ర నిఘావర్గాలు సైతం ఇదే అంశంపై హెచ్చరికలు జారీ చెయ్యడంతో దాడులు జరిగే అవకాశం ఉండవచ్చునేది స్పుష్టం..

**–శరణమా..మరణమా...**

నాలుగు దశబ్దాల ఉద్యమ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా గడ్డు పరిస్థితులు ఎదురుకావడంతో మావోయిస్టులను అంతుపట్టడంలేదు.ఎటువంటి చర్చలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్దంగా లేకపోవడంతో ఇక శరణమా..లేక మరణమా అనేది తేల్చుకోనున్నారు...సిద్దాంత పరంగా శరణమనేది వారి హిస్టరీలో లేని అంశం.ఇక దాడులకు దిగితే నాడు ఉన్న పరిస్థితి నేడు లేవనే చెప్పవచ్చును.ఈ క్రమంలో ఏం చెయ్యాలి అన్న ఆలోచనలోనే ఉన్న పరిస్థితి నేడు కనిపిస్తుంది.చెట్టుకొక్కరు పుట్టకొక్కరు ఉన్న నేటి పరిస్థితి లో పార్టీ పొలీట్ బ్యూరో నిర్ణయం తీసుకోవడం కష్టతరంగా మారింది.ముందుగా ఆ పార్టీ దృష్టి పెట్టాల్సిన ప్రధాన అంశం ఏదైనా ఉందంటే పార్టీ చీఫ్ ను ఎన్నుకోవడమే వారి ముందు ఉన్న ప్రధాన కర్తవ్యం..

**–ఉద్యమానికి చీకటి రోజులు**

మావోయిస్టు ఉద్యమానికి చీకటిరోజు అంటు ఏదైనా ఉంది అంటే మాఢ్ ఏరియా లో జరిగిన ఎన్ కౌంటర్ అని చెప్పవచ్చును.ఆ ఎన్ కౌంటర్ 27 మంది మృతిచెందగా అందులో పార్టీ చీఫ్ ఉండటం అత్యంత భాదాకరమైన అంశం డివిజన్ జిల్లా రాష్ట్ర స్థాయి నేతలకే భారీ భద్రత ఉంటుంది.వారిని హతమార్చడమే పెద్ద కష్టంతో కూడిన అంశం..అందులో పార్టీ చీఫ్ నే ఎన్ కౌంటర్ పై భారీ స్కెచ్ జరిగిందని ఊహించవచ్చును..నంబాల కేశవరావును పట్టుకొని హత్యచేసి ఎన్ కౌంటర్ అనే కట్టుకథ అల్లినారు అని ప్రజా సంఘాలు మానవ హక్కుల సంఘాలు ఆరోపించిన మాటల్లో వాస్తవం ఉండే పరిస్థితులు కన్పిస్తున్నాయి...కేశవరావు అనారోగ్యం తో ఒరిస్సాలోని ఓ రహస్య ప్రాంతంలో ఉండి చికిత్సలు నిర్వహిస్తుండగా పట్టుకొని కాల్చి చంపారని అరోపనలు సైతం చేసారు.మావోయిస్టు రహిత భారత్ లక్షంగా ముందుకు సాగుతున్న ఆపరేషన్ లో ఎటువండి ఆరోపనలకు చర్చలకు లొంగకుండా 2026 మార్చి31 పెట్టుకున్న టార్గెట్ పూర్తిచెయ్యాలని లక్షమే ముందున్న కర్తవ్యంగా కనిపిస్తుంది. ప్రభుత్వ విధానం ఈ విధంగా ఉండటంతో మావోలు సైతం ఉద్యమానికి మరింత ఊతం ఇచ్చే అవకాశం ఉండవచ్చని తాజా పరినామాలను పరిశీలిస్తున్న విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు అణుగుణంగా మావోయిస్టు పార్టీ సైతం అందుకు సన్నద్దం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి..కాకపొతే నేటి పరిస్థితుల్లో ఆది సాద్యం కాకపొయినా ప్రతి దాడులు తప్పవు అనే స్పుష్టం...

**–ఎన్ కౌంటర్ మృతుల గుర్తింపు**

మాడ్ ఏరియా జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పక్రియ పూర్తి అయ్యింది.ఈ మేరకు గురువారం పత్రికలకు ప్రకటన విడుదల చేసారు..వారి వివరాలు ఇలా ఉన్నాయి..

నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు (రూ.10కోట్లు రివార్డు.. అన్ని రాష్ట్రాలతో కలిపి), జంగు నవీన్ అలియాస్ మధు (రూ.25లక్షల రివార్డు), సంగీత (రూ.10లక్షల రివార్డు), పాత్ర (రూ.10లక్షలు), రోషన్ అలియాస్ టిప్పు, మహేస్, అనిల్, చందర్ మొడియం (రూ.10లక్షలు), సోమ్లీ అలియాస్ సంజంతిన్, హిద్మే (రూ.10లక్షలు), యుగేంద్ర అలియాస్ వివేక్ (రూ.8లక్షలు), ఉంగ అలియాస్ నవీన్, గుడ్డు మద్వి, బుచ్చి అకా బసంతి, అకా రామేముచకి (రూ.8లక్షలు), బిమే అలియాస్ భీమ్, మాపెస మద్ది, భర్త లాల్సు ఓర్సా (రూ.8లక్షలు), రవి వాండో (రూ.8లక్షలు), గీతా (రూ.8లక్షలు), జుగో అలియాస్ జమున పొడియం (రూ.8లక్షలు), విజ్జ అకా లాల్సు ఉర్సా హ, చోటి అకా రేష్మా పొడియం (రూ.8లక్షలు), కోసి అలియాస్ క్రాంతి మద్వి (రూ.8లక్షలు), ఈడెమే అకా సాంకి ముచక్ (రూ.8లక్షలు), సూర్య అలియాస్ సంతు తాటి (రూ.8లక్షలు), కోసా అలియాస్ నాగేష్ హోడి (రూ.8లక్షలు), రాజు ఓయం (రూ.8లక్షలు), భద్రు ఒడి (రూ.8లక్షలు), మాండ్కో అలియాస్ సరిత, రాజేష్ తెల్లం అలియాస్ జిల్లా (రూ.8లక్షలు), శ్లోకా అలియాస్ రాగోవేకో (రూ.8లక్షలు), కల్పన అవలం అలియాస్ ఎడో (రూ.8లక్షలు), నందు అలియాస్ నీలేష్ మాండవి (రూ.8లక్షలు), సునీల్ (రూ.8లక్షలు)లు ఉన్నారు.

## ప్రపంచ సుందరీమణులతో ఐకెపి సక్సెస్ స్టోరీ ల ప్రదర్శన

### ప్రపంచ సుందరిమణులతో ప్రతిభను చాటిన వరంగల్ జిల్లా ఉత్తమ మహిళలుఓరుగల్లు మహిళల ప్రతిభను అభినందించిన మంత్రి సీతక్క

*వరంగల్ కలెక్టరేట్ మే 22 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరీమణులతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉత్తమ ఎంటర్ప్రెనర్ ల సక్సెస్ స్టోరీల ప్రదర్శన గురువారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళలు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వరంగల్ జిల్లా నుండి వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కొంగ రజిత ఉత్తమ ఎంటర్ప్రెనర్గా పాల్గొని తాను ఒక పేద కుటుంబం నుండి స్వయం సహాయక సంఘాల ఆర్థిక తోడ్పాటుతో స్వయం ఉపాధి రంగంలో తాను సాధించిన సుస్థిరత గురించి వివరించడం జరిగింది. తన ప్రతిభను పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి మంత్రి ధనసరి సీతక్క అభినందించారు. రజిత తో పాటు జిల్లా సమైక్య ప్రతినిధులు హైమావతి భాగ్యలక్ష్మి శ్రీ, ధనలక్ష్మి శ్రీ ఓరుగల్లు మహా సమైక్య ప్రతినిధులు అరుణ సునీత మీనా తదితరులు పాల్గొన్నారు







## ప్రధాని మోడీచే వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభం

*వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త*

వరంగల్ జిల్లా అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వేస్టేషన్ ను గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్న నేపథ్యంలో వరంగల్ రైల్వేస్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు భూపతి శ్రీనివాస రాజు, రాష్ట్ర రెవెన్యూ, హోసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ,ఎంపీ లు డీకే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాశ్ రెడ్డి , కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, రైల్వే ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఈటలకు స్వాగతం పలికిన బిజెపి నాయకులు

*పరకాల మే 22 (ప్రభాత వార్త)*




బీజేపి జాతీయ నాయకుడు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కు పరకాల బిజెపి నేతలు ఘన స్వాగతం పలికారు. గురువారం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ.25.41 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభోత్సవంలో పాల్గొన్న మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు తో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాలకు వెళుతున్న క్రమంలో పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద ఆయన కు ఘనంగా స్వాగతం పలికి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, పరకాల రూరల్ అధ్యక్షుడు కాసగాని రాజ్ కుమార్, నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, సీనియర్ నాయకులు ఎర్ర రామన్న, చందుపట్ల రాజేందర్ రెడ్డి, కుక్కల విజయ్ కుమార్ సంఘ పురుషోత్తం బాసాని సోమరాజ్ ,కుంట మల్ల గణేష్, ఆకుల రాంబాబు, పావుశెట్టి శ్రీనివాస్, ముత్యాల దేవేందర్, కందుకూరి గిరిప్రసాద్ ,ధర్నా సునీల్ ,సారంగ నరేష్, పల్లెబోయిన భద్రయ్య, చంద్రిక అశోక్ ,గాజుల రంజిత్ ,ఆర్పీ సంగీత బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి పోటీల్లో హనుమకొండ జిల్లాకు బహుమతి

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం మే 22 :*

అంతర్జాతీయ జీవవైవిద్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జీవవైవిద్య మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బిర్లా సైన్స్ సెంటర్ లో, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ( యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ) వరంగల్ జిల్లాకు బహుమతిని ప్రకటించారు.పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక వారు నిర్వహించిన అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు గాను, శ్రీ.కాళీచరణ్( ఐఎఎస్)




సెక్రటరీ, తెలంగాణ జీవ వైవిధ్య మండలి మరియు డాక్టర్ సి.సువర్ణ (ఐ ఎఫ్ ఎస్) ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చేతులమీదుగా ప్రశంసా పత్రం,మెమొంటో అందజేసి అభినందనలు తెలిపారు.ఈ పురస్కారం రావడం జిల్లాకు గర్వకారణం అని, తమ సంస్థకు నూతన ఉత్సాహాన్ని కలిగిస్తుంది ఇంకా చాలామందికి ప్రేరణగా నిలుస్తుంది అని అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కె.పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి టి.శ్రవణ్ కుమార్,ఇ.సి మెంబర్ వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం సందర్శించిన అదనపు కలెక్టర్

*లింగాలఘణపురం, మే 22 ప్రభాతవార్త :*

లింగాలఘనపూర్ ఎంపీడీఓ కార్యాలయాన్ని గురువారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకం, ఉపాధిహామీ పనులపైన అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువవికాసం పథకంకి సంబందించిన వెరిఫికేషన్, ఆన్లైన్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తికావాలన్నారు.ఉపాధి హామీ పనులకు సంబందించి కూలీల కనీస వేతనం ఎక్కువ పడేటట్టుగా అవగాహన కల్పించాలని,ఎక్కువ మంది లేబర్‌కి పని కల్పించాలన్నారు.రానున్న వర్షాకాల నేపథ్యంలో ఎక్కడెక్కడ మొక్కలు నాటుతున్నారని.. ఇందుకు సంబందించి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు.

# మండలంలో తిరుగుతున్న ఇసుక, కంకర లారీల యాజమానులకు, డ్రైవర్లకు సూచనలు

**అన్నపరెడ్డిపల్లి/ చంద్రుగొండ ప్రభాతవార్త :**

మండలంలోని తిరుగుచున్న లారీలు ఓవర్‌లోడింగ్ నిషేధించాలి: గరిష్ట లోడును మించకుండా సరుకు రవాణా చేయాలి. చేయాలని స్థానిక ఎస్సై తెలిపారు శ్రమ విరామాలు తప్పనిసరి: డ్రైవర్లు నిరంతర ప్రయాణం చేయకుండా, ప్రతి 4-5 గంటలకోసారి విశ్రాంతి తీసుకోవాలి.మద్యం సేవించి వాహనం నడపకూడదు: మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంలో వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకోబడును. వాహనానికి సరైన లైటింగ్, రిఫ్లెక్టర్‌లు ఉండాలి: ముఖ్యంగా రాత్రి ప్రయాణంలో హెడ్‌లైట్లు, టెయిల్ లైట్లు, రిఫ్లెక్టర్‌లు పనిచేసేలా చూసుకోవాలి.సీటు బెల్ట్‌లు తప్పనిసరి: డ్రైవర్లు, సహచరులు సీటు బెల్ట్ ధరించాలి.రద్దీ ప్రదేశాలలో నెమ్మదిగా నడపాలి: స్కూళ్లు, మార్కెట్లు, గ్రామ కేంద్రాలు వంటివి వచ్చినప్పుడు నెమ్మదిగా నడపాలి. వాహన నిర్వహణ: బ్రేక్‌లు,



టైర్లు, స్టీరింగ్ వంటి భాగాలను తరచూ తనిఖీ చేయాలి. యూటర్న్ వద్ద జాగ్రత్తగా తిరగాలి.

# నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**పినపాక ప్రభాత వార్త, మే 22:**

మండల పరిధిలోని జానంపేట గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంలో 08 లీటర్ల నాటు సారా తరలిస్తుండగా ఆ వ్యక్తిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని మణుగూరు ఎక్సై జ్ సీఐ రాజిరెడ్డి తెలిపారు.సిఐ రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన భూక్య రామారావు తమ ద్విచక్ర వాహనంపై ఎనిమిది లీటర్ల నాటు సారను తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని, నాటు సారా,రవాణా కి ఉపయోగించిన ద్విచక్ర వాహనం ని స్వాధీనం చేసుకొని వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా, నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక అమ్మినా, సరఫరా చేసినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో కానిస్టేబుల్ లు శ్రీను, ఆంజనేయులు, సతీష్, ప్రసన్న కుమార్ లు పాల్గొన్నారు.

# యువ న్యాయవాదికి డాక్టర్ పట్టా

**కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:**

చైతన్య విశ్వవిద్యాలయం, హైదరాబాదు నుండి పీహెచ్డీ పట్టా అందుకుని ఉరువారం నుండి అధికారికంగా డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్‌గా గుర్తింపు పొందిన యువ న్యాయవాది కన్నెకంటి ప్రవీణ్ కుమార్ పలువురి న్యాయవాదులు హృదయపూర్వక అభినందనలు. ప్రవీణ్ విజ్ఞాన సాధనకు, పట్టుదలకు గర్వపడుతున్నాము. భవిష్యత్తులో ప్రవీణ్ మరెన్నో విజయాలు సాధించి, న్యాయవృత్తికి విశేష గౌరవాన్ని తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, ప్రవీణ్ కి బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షులు జే గోపికృష్ణ కార్యదర్శి మాధవరావు ,




కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్ ఉప్పు అరుణ్ ప్రసాద్ కె చిన్నికృష్ణ అడపాల మహాలక్ష్మి, హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు ఇంకా ప్రవీణ్ విజయయాత్ర నిత్యం కొనసాగాలని కోరుకున్నారు

# కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ

## - ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు

**కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:**



వైద్య ఆరోగ్యశాఖ తనిఖీ బృందాలు సాధారణ ఆరోగ్య సౌకర్యాల ఆడిట్‌లో భాగంగా గురువారం కొత్తగూడెంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించాయి. ఈ తనిఖీకి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగబుషణం, డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్‌మోహియుద్దీన్‌లతో కలిసి నాయకత్వం వహించారు.తనిఖీ సమయంలో, కొత్తగూడెంలోని స్వేచా ఆసుపత్రిలో అవకతవకలు గుర్తించబడ్డాయి. ధృవీకరణ తర్వాత, ఆసుపత్రి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టాన్ని ఉల్లంఘించినట్లు తేలింది. ఫలితంగా, స్వేచా ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని స్వాధీనం చేసుకున్నారు.జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డీఎంహెచ్‌వో డాక్టర్ ఎల్. భాస్కర్, జిల్లాలోని అన్ని క్లినికల్ సంస్థలకు కఠినమైన హెచ్చరిక జారీ చేశారు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం కింద తప్పనిసరి ప్రమాణాలు, సౌకర్యాలను పాటించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పాటించకపోతే తీవ్రమైన చట్టపరమైన, పరిపాలనా చర్యలకు దారి తీస్తుంది. అన్ని ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు జరిమానాలను నివారించడానికి సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా తమ కార్యకలాపాలు ఉండేలా చూసుకోవాలని కోరుతున్నాము.

# జై హనుమాన్....

## - ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

## - ఎన్ఎంసీసీ యూత్ ఆద్వర్యంలో అన్నదానం




**కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:**

రామభకక్త... పరమసుత వీరహనుమాన్... అంజని పుత్ర ఆంజనేయస్వామి జయంతి వేడుకలు గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో శ్రీశ్రీశ్రీ హనుమాన్ సేవా సమితి అధ్యక్షుడు మండల శ్రీనివాసరావు, ఎన్ఎంసీసీ యూత్ సౌజన్యంతో పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిగా భక్తులు, ప్రయాణీకులు అన్నదానంలో పాల్గొన్నారు. భక్తిభావం వెల్లివిరిసింది. ఎక్కడ చూసినా జై హనూమన్ అంటూ నినాదాలు చేశారు. సంజీవని పర్వతాన్ని ఎత్తిన బలవంతుడైన దేవుడు మనకు తోడుగా ఉంటే కొండలాంటి సమస్యలు కూడా పటాపంచలవుతాయని భక్తులు విశ్వసించి పూజల్లో పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు విధిగా నిర్వహించాలి

**అశ్వారావుపేట రూరల్, మే 22 ప్రభాతవార్త:**

భూసార పరీక్షలు విధిగా నిర్వహించాలని ప్రొఫెసర్ రాంప్రసాద్ ఎర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు భూసార పరీక్షలపై ములకలపల్లి గుడ్ షెఫర్డ్ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ పావని, డాక్టర్ నీలిమలు మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల తయారీ, కిచెన్ గార్డెన్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా భూసార పరీక్షలు నిర్వహించడం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ నిర్మల, మహిళ రైతులు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో తండ్రీ, కొడుకు మృతి

**తల్లాడ, మే 22, ప్రభాతవార్త**

తల్లాడ ఎన్టీఆర్ నగర్‌కు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కళ్ళ



ముందే కుమారుడు మృతిచెందగా తండ్రి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన తల్లాడ మండలంలో చోటు చేసుకుంది. కల్లూరు మండలం చంద్రుపట్లకు చెందిన కొత్తపల్లి రాంబాబు (32), ఆయన కుమారుడు శ్రీశాంత్ (8) తల్లాడ నుంచి ద్విచక్ర వాహనంపై కల్లూరు వైపు వెళుతుండగా సత్తుపల్లి నుండి డిసిఎం వ్యాన్ చిల్లకల్లు వెళుతుండగా ఎన్‌టీఆర్ నగర్‌కు వద్దకు



రాగానే ఢీకొనడంతో తండ్రి కొడుకులు విగతజీవులుగా మారగా, చికిత్స నిమిత్తం ఖమ్మం తరలిస్తుండగా శ్రీశాంత్ మృతిచెందగా రాంబాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతు తండ్రి మృతిచెందాడు. రాంబాబు కల్లూరులో హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తుండగా ఇటీవల 200 మందికి పైగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిసింది.ఈ మేరకు ఎస్సై బి. కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తండ్రీ కొడుకుల మృతితో చంద్రుపట్లలో విషాదం నెలకొంది.

# రహదారి ప్రమాదంలో లారీ డ్రైవర్ దుర్మరణం

**సారపాక, ప్రభాతవార్త :**



రహదారి ప్రమాదంలో కంటైనర్ లారీ డ్రైవర్ మృతి చెందిన విషాద సంఘటన సారపాకలో గురువారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసుల వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా ట్యాల మండలం నేరెడ గ్రామానికి చెందిన ఐతరాజు నరేశ్ (35) కంటైనర్ లారీలో పేలుడుపదార్థాల లోడ్‌తో ఒడిశా వెళ్తున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం సారపాక సంత సమీపంలో ఎదురుగా ఉన్న ట్రాక్టర్‌ను తప్పించబోయి కల్వర్టును ఢీకొట్టాడు. ఈ ఘటనలో నరేశ్ కంటైనర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. స్థానికులు ఆయనను బయటకు తీసి భద్రాచలం ఆసుపత్రికి తరలించగా పరీక్షింన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## -బారికేడ్లు ఏర్పాటు చేయాలి

సారపాక శ్రీరామపురం బీపియల్ స్కూల్ ప్రాంతం నుంచి సారపాక ప్రధాన కూడలి వరకు బారికేడ్లు, వేగ నిరోదకాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు డిమాండ్లు వ్చన కూడా అధికారులు స్పందించకపోవడం వలన ఇలాంటి రోడ్డు ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయనే విమర్శలు లేకపోలేదు. సారపాక సంతప్రాంతం బాగా డౌన్ ఏరియా కావడంతో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇకనైనా అధికారులు స్పందిం బారికేడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# గిరిజన మహిళలకే ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత

**-బినామీలను నమ్మి ఇసుక ర్యాంపుల నిర్వహణను అప్పగించవద్దు**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన గ్రామాలలో పిసా యాక్ట్ ప్రకారం ఆదివాసి గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకొని తమ గ్రామాలలోని కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందడానికి ఆ గ్రామంలోని గిరిజన మహిళా సొసైటీలకే పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఏజెన్సీ ప్రాంతంలోని ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న మహిళా సొసైటీలతో ఒకరోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ మహిళలతో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న గిరిజన మహిళలు కాంట్రాక్టర్లను, బినామీలను నమ్మి ఇసుక ర్యాంపుల నిర్వహణ వారికి అప్పగించకుండా మహిళలందరూ ఐకమత్యంగా ఉండి గోదావరిలో నుండి ఇసుక వెలికితీత మరియు నిర్వహణ బాధ్యత, ఉత్పత్తి స్థాయిలో ఏజెన్సీ ప్రాంతంలోని





ఆయా గ్రామాల పరిధిలో ఉన్న సొసైటీలు సొంతంగా ఇసుక ర్యాంపులు నిర్వహించుకోవడానికి, తద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. అంతకుముందు ఇసుక ర్యాంపుల నిర్వహణ తీరు మరియు ఎదుర్కొంటున్న సమస్యలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక ర్యాంపులు నిర్వహించే మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలని, బినామీలను ఎవరిని దరిచేరకుండా చూడాలని, ఇసుక సరఫరాకు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన మహిళలకు సూచించారు. మహిళలు ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు. ఇసుక ర్యాంపులు సొంతంగా నిర్వహించుకునే గిరిజన మహిళలకు సాంకేతిక సహకారం మరియు ఆర్థిక సహకారంతో పాటు మహిళలందరికీ తగిన శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని అన్నారు. ఇసుక ర్యాంపుల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసా స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ వివిధ గ్రామాల నుండి వచ్చిన సొసైటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ ఆలయాల్లో ఎమ్మెల్యే డా.తెల్లం ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :


గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పట్టణంలోని పలు ఆంజనేయస్వామి వారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రిడ్జి సెంటర్ వద్ద గల అభయాంజనేయస్వామి వారిని, తాతగుడి సెంటర్ నందు గల దాసాంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురోరాగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిధిగా హాజరై పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో మొత్తం 29 లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటీ ముద్దరాజు, పీఏసీఎస్ చైర్మన్ రవి, మార్కెట్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్, సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## రూ.36 లక్షలు ప్రమాద బీమా చెక్కులు అందజేత

**-కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్య, జీవిత బీమా చేయించుకోవాలి**

**-తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నాగరాజు**

బూర్గంపహాడ్, మే 22, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నందు మేనేజర్ రాచబంటి నరేష్ యాదవ్ అధ్యక్షతన బాధిత కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా, సహజ మరణాలకు సంబంధించిన 9మంది బాధిత కుటుంబ సభ్యులకు (నామినీ) రూ. 36లక్షల 40వేలు చెక్ లు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ.. కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్య, జీవిత బీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నాగరాజు, ఎఫ్ఐసి సునీల్ కుమార్, భద్రాచలం హబ్ మేనేజర్ రమేష్ రెడ్డి, నాగినేనిప్రోలు బ్రాంచ్ సిబ్బంది బి. ఉదయ్ కుమార్, సిహెచ్. రామకృష్ణ, ఎమ్. సాయి కృష్ణ, పాషా, ఐకెపి డిపార్ట్మెంట్ ఏపీఎం నాగార్జున, కమిటీ కోఆర్డినేటర్ తులసి, ఎస్బిఐ జనరల్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ కె. నాగేంద్ర బాబు, ఎస్బిఐ లైఫ్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ బి. నందు, వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ కౌన్సిలర్ డి. గ్రీష్మ, డి. లక్ష్మణ్ పాల్గొన్నారు.




## ఉచిత వైద్యశిభిరం విజయవంతం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దు మ్ముగూడెం మండల ంలోని మారాయిగూడెం, పరిసర గ్రామాల ప్రజలకు నీరజ హస్పిటల్ భద్రాచలం ఆధ్వర్యంలో మారాయిగూడెంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిభిరం విజయవంతం అయ్యింది. ఈ శిభిరంలో నీరజ హస్పిటల్ వైద్యులు డా.నీరజారెడ్డి (ఎం.డీ జనరల్ మెడిసిన్), డా.శ్రీకాంత్‌రెడ్డి (పీడియాట్రిక్, చిన్నపిల్లల వైద్య నిపుణులు)పాల్గొని సేవలందించారు. రోగులను బీపీ, షుగర్, ఈసీజీ, గుండె మొదలను అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 500ల మంది ఈ వైద్యశిభిరంలో పాల్గొని వైద్య సేవలను పొందారు. అదేవిధంగా వైద్యులను రాబోయే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ వైద్యశిభిరంలో సీపీయం నాయకులు కారం పుల్లయ్య, అపక రంగయ్య, తిరుపతిరావు, మారయ్య, ఆర్ఎంపీ వైద్యులు అజీజ్, భాస్కర్, శేషు, వర్మ, హస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సైనిక్ స్కూల్ ఫలితాల్లో బ్రిలియంట్ ప్రభంజనం

సారపాక, ప్రభాతవార్త :

గురువారం ప్రకటించిన సైనిక్ స్కూల్ ఫలితాల్లో సారపాక కేంద్రంగా బ్రిలియంట్ స్కూలువిద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఏకంగా ఒక స్కూల్ నుండి ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయి సైనిక్ స్కూల్‌కు ఎంపిక అవ్వడం పట్ల బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డా.బీఎస్ఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇదే విధంగా మునుముందు కూడా ఏజెన్సీ ప్రాంతాల నుండి అనేకమంది విద్యార్థులని ఇలాంటి పోటీ పరీక్షలు పంపించి సీట్లు సాధిస్తామని అన్నారు. అలాగే తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు బ్రిలియంట్ స్కూల్‌ని ఎంచుకోండి.. భవిష్యత్తులో ఉన్న స్థానానికి చేరుకుంటారని భరోసా ఇచ్చారు. గత పది సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఇలా నవోదయలు, సైనిక్, ఏకలవ్య స్కూల్ కి సీట్లు సాధించడం ఒక బ్రిలియంట్ విద్యాసంస్థలకే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ జాతీయ స్థాయి పరీక్షలు సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు, సహకరించిన తల్లిదండ్రులకు అభివాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








# బిఆర్ఎస్ పార్టీ న్యాయవాదుల పక్షపాతి

## - కొత్తగూడెం న్యాయవాదులతో ముఖాముఖిలో ఏనుగుల రాకేష్ రెడ్డి...

కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:





బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కు విచ్చేశారు. అనంతరం సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదులతో ముఖాముఖి కార్యక్రమంలో రాకేష్ రెడ్డి, లక్కినేని సత్యనారాయణ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని,ముఖ్యంగా న్యాయవాద వృత్తి లో ప్రతిష్ఠను నిలుపుకోవడానికి, వారి ఆరోగ్య భద్రతను, ఆర్థిక స్థిరతను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని అన్నారు ముఖ్యంగా, న్యాయవాదుల కోసం ప్రత్యేక హెల్త్ కార్డుల అమలు ద్వారా, వైద్య సేవలకు అందుబాటులో కల్పించడమే కాకుండా, కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతకు మేరుగైన భరోసా ఇచ్చిందని నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ఇది రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది న్యాయవాదులకు మరియు వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. కోవిడ్ 19 మహమ్మారి సమయంలో, దేశం మొత్తం లాక్‌డౌన్ లో ఉండగా, న్యాయవాదులు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేకంగా స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అందరు న్యాయవాదులకు రెండు పర్యాయాలు ఆర్థిక సహకారం అందించారని ఇది అప్పట్లో దేశంలో మరెక్కడా జరుగని విధంగా ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ చర్యలన్నీ న్యాయవాద వృత్తి పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వ దృఢమైన పక్షపాతం, నిబద్ధత, గౌరవం అనే దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. న్యాయవాదుల సంక్షేమాన్ని ప్రభుత్వ విధానాల్లో భాగం చేసుకొని, న్యాయవాదులకు వంద కోట్ల రూపాయలతో నిధితో అడ్వకేట్స్ వేల్ఫేర్ ట్రస్టు ను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పడిన ఏకైక ప్రభుత్వం టబిఆర్ఎస్ ప్రభుత్వం అని ధైర్యంగా చెప్పవచ్చు అని అన్నారు. ఈ నేపథ్యంలో,న్యాయవాద సంఘాలు,న్యాయవాదులు, ఈ సేవలను గుర్తుంచుకొని, బిఆర్ఎస్ పార్టీ చేసిన సేవలకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యాయవాదుల మద్దతు బిఆర్ఎస్ కు అందించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ, బిఆర్ఎస్ లీగల్ సెల్ సినియర్ న్యాయవాదులు వై.బాబురావు, తోగరు రాజశేఖర్, యస్.విజయ భాస్కర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సినియర్ న్యాయవాదులు ఆర్.విజయ్ కుమార్, వి.నాగిరెడ్డి, వి.కోటం రాజు, జే.పద్మనాభరావు, జీ.రాంముర్తీ, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, యర్ర కామేష్, బండ్ల రాజశేఖర్, డి. రాజేందర్, బిఆర్ఎస్ లీగల్ సెల్ భాధ్యులు సంకుబాపన అనుదీప్, సామంత్, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, మునికోటి రాకేష్, రమేష్, ధరవత్ రాధాకృష్ణ, సయ్యద్ ముజిబ్ ఉల్లా, మహేష్ ఆనంద్, మహిళా న్యాయవాదులు ఆడపాల మహాలక్ష్మీ, కాకాటి నీలివేణి, జ్యోతి, అరుణ లత, బేబి షామిలి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

## - డిఎస్పీ రెహమాన్

కొత్తగూడెం క్రైం, మే 22 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ భాగ్యరెడ్డి వర్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.... అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు, గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. భాగ్యరెడ్డి అసలు పేరు మ్యాదరి భాగయ్య అని,ఎన్నో పోరాటాల ఫలితంగా వర్మ అనే బిరుదు వచ్చిందని అన్నారు.సమాజంలో అందరూ సమానమే అని,సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేసారని అన్నారు.అణగారిన,దళితుల అభివృద్ధికి విద్యాసంస్థలు నెలకొల్పి వారి జీవితాల్లో విద్య తో వెలుగులు నింపారని కొనియాడారు.జగన్ మిత్ర మండలిని స్థాపించి దళితుల చైతన్యం కోసం పాటుపడ్డారని అన్నారు.దేవదాసి,జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి వారి కోసం కృషి సల్పారని అన్నారు. వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్.ఐ లాల్ బాబు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎం.టి.ఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంశా పత్రాన్ని అందుకున్న కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

## - ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైం, మే 22 - ప్రభాతవార్త:

పొక్సో కేసులలో త్వరితగతిన దర్యాప్తును పూర్తి చేసి కేసుల పరిష్కారానికి కృషి చేసిన కొత్తగూడెం డిఎస్పి రెహమాన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి బుధవారం





హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఇందులో భాగంగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పొక్సో కేసులలో త్వరతగతిన దర్యాప్తు పూర్తి చేసి కేసుల పరిష్కారానికి కృషి చేసినందులకుగాను డీజిపి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు తమ కార్యాలయంలో డిఎస్పీ రెహమాన్‌ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సాబీర్ పాషా



కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి సందర్భంగా రామవరం సి అర్ పి క్యాంపు లోని హనుమాన్ ఆలయం వద్ద కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబీర్ పాషా ప్రారంభించారు,ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఈ ఆలయ ప్రాంగణంలో కుల మతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం ఎంతో అభినందనీయం అని కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కంచర్ల జమలయ్య,పాటి మోహన్రావు మునిగడప వెంకటేశ్వర్లు,గుత్తుల శ్రీనివాస్,మర్రి గోపికృష్ణ, సుధాకర్ రాజు,అశోక్,దిలీప్ గుప్తా, సందబోయిన శ్రీనివాస్, కుమార్, సతీష్, జాన్,ఏసు, చిన్న, మిల్కీ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి పూజల్లో పాల్గొన్న కోనేరు చిన్ని



కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. పలు హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా పలు మంటపాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హనుమంతుడి కరుణా కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడు ఊండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షపాతి ప్రభుత్వమని, నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని చేరుతాయని అన్నారు. స్వామివారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని చెప్పారు.



# హనుమాన్ జయంతి పూజల్లో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, మే 22 – ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచ లోని పలు దేవాలయాల్లో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజారి బృందావనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఆకు పూజ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. పాత



పాల్వంచలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదానాల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వందలాదిమంది భక్తులు పూజలు చేశారు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్, సుంకర వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.




## కేటీపీఎస్‌లో భాగ్యరెడ్డి వర్మ జయంతి

**పాల్వంచ టౌన్, మే 22 – ప్రభాతవార్త:**



కేటీపీఎస్ 5, 6 దశలలో భాగ్య రెడ్డి వర్మ 137 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేటివ్ భవనంలో భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి సీఈ పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా సీఈ ప్రసంగిస్తూ... భాగ్య రెడ్డి వర్మ సాధారణ దళిత కుటుంబంలో జన్మించి కులవివక్ష, అంటరానితనం, కుల నిర్మూలన, అవిద్య, మూఢ నమ్మకాలు, జంతు బలులు మొదలగు సామాజిక రుగ్మతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని, ఆనాటి సమాజానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప దార్శనికుడని కొనియాడటం జరిగినదని, అలాగే వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే గాక సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారికి మన వంతు సాయం అందించాలని, అదే మనం భాగ్య రెడ్డి వర్మకి ఇచ్చే ఘన నివాళి అని ఆకాంక్షించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు సత్యనారాయణ, ధర్మారావు. కృష్ణ , డీవైసీఎస్ రామారావు , ఇంచార్జ్ ఎస్ఈ వరప్రసాద్ , సమ్మయ్య, కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ గారు, ఇంజనీర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగినది.

# భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం: జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, మే 22 – ప్రభాతవార్త:** దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం భావితరాలకు ఆదర్శం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘసంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారి చూపిన ఉద్యమకారుడు, హక్కుల కార్యకర్త అన్నారు. దళిత పాఠశాలలు స్థాపించి బాల్య వివాహాలు, అంటరానితనం వంటి దురాచారాలపై ఉద్యమించారన్నారని ప్రశంసించారు. అహింస సమాజాన్ని స్థాపించి సంఘ సంస్కరణలకు, దళితుల అభ్యున్నతికి గట్టి పునాది వేశారన్నారు.



మద్యపాన నిషేధం, గ్రంథాలయాలు ఏర్పాటు వంటి కార్యక్రమాలలో తనదైన ముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఓ సంజీవరావు, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఏ ఓ రామకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు సైతం గెలుపు ఫలాలు చేరవేస్తాం

- పల్లెల ప్రగతి కోసం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశాం
- గ్రామాల్లో కనీస వసతుల కల్పన బాధ్యతను విస్మరించను
- పోడు పట్టాల సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తా
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**పాల్వంచ రూరల్, మే 22 – ప్రభాతవార్త:** మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల్లో రూ.157.5లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ పల్లెల్లో ప్రగతి కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో తనపై అపారమైన నమ్మకంతో నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలకు మౌలిక వసతులు కల్పన బాధ్యతను విస్మరించనని అన్నారు. పోడు పట్టాల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యకు పరిష్కారం చూపించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డీని రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏడీఈ, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండా వెంకన్న, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, గిరి, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, జకరయ్య, వేములపల్లి శ్రీను, రంజిత్, శ్రీను, చెన్నయ్య, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ దేవాలయంలో హనుమాన్ దీక్ష ఇరుముడులు

- పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, మే 22 – ప్రభాతవార్త:** పాల్వంచ కేటీపీఎస్ లోని రాధాకృష్ణ దేవాలయంలో హనుమాన్ దీక్షపరులు ఇరుముడులు కట్టుకొని కొండగట్టు బయలుదేరి వెళ్లారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసుకున్న అనంతరం దీక్షపరులు ఇరుముడులు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శివరామకృష్ణ, బాలాజీ, నరసింహా, రమేష్, అశోక్, ప్రతాప్, తిరుపతి, దుర్గాప్రసాద్, శేషు, ప్రస్విత్, ఉపేందర్, శశి నందన్, ఉపేందర్ స్వామి, కాంగ్రెస్ నాయకులు సందు ప్రభాకర్, కేసులాల్ నాయక్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన వలస ఆదివాసీ నిరుపేద విద్యార్థి

**పాల్వంచ టౌన్, మే 22 – ప్రభాతవార్త:**



వలస ఆదివాసీ పేద కుటుంబంలో చదువుల ఆణిముత్యం మెరిసిందిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం దంతేల బోర ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో .... ఆదివాసీ పేద కుటుంబంలో జన్మించిన వెట్టి లక్ష్మణ్ అనే విద్యార్థి బూర్గంపహాడ్ మండలం ఉప్పుసాక లోని హాస్టల్లో ఉంటూ చదువుకుంటూ ఈ సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 457 మార్కులు సాధించాడు. ఈ బాలుడి మార్కులు చూసి కూలీ చేసుకొని జీవించే నిరుపేద కుటుంబంలో పుట్టి చాలా శ్రద్ధగా చదివి 457 మార్కులు సాధించటం చాలా గర్వకారణం అని చుట్టుపక్క గ్రామాల ప్రజలు, విద్యార్థులు చర్చించుకోవడం మెచ్చుకోదగ్గ విషయం.

## ఆదివాసీల బూటకపు ఎన్కౌంటర్ లని ఖండిస్తూ న్యూడెమోక్రసీ నిరసన

**పాల్వంచ టౌన్, మే 22 – ప్రభాతవార్త:** సిపిఐ మావోయిస్టు కేంద్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావుతో పాటు మరో 26 మంది ఆదివాసీల బూటకపు ఎన్కౌంటర్ ను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు పాల్వంచలో నటరాజ్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. అలాగే కామ్రేడ్ నంబాల కేశవరావుకి బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన అమరవీరులకు సంతాపం తెలియ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... భారతదేశంలో భూమి భుక్తి ఈ దేశ విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం,నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం,ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు నిర్వహిస్తూ ఈ దేశానికి నిజమైన దేశభక్తులుగా నిలిచిన నక్సలైట్లను బూటకపు ఎన్కౌంటర్ ల పేరుతో కాల్చి చంపుతున్నారని ఇది ఎలా ప్రజాస్వామ్యం అవుతుందో ప్రజలే తెలపాలని వారన్నారు. మరోపక్క పహల్గామ్ యుద్ధం జరిగితే రెండు దేశాల ప్రజలకు నష్టం ఉండొద్దని శాంతి నెలకొల్పాలని భావించి యుద్ధం విరమించిన, కనీసం పహల్గాం ఉగ్రవాదుల ఆచూకీ కూడా కనుక్కోలేని ఈ దేశ పాలకులకు ఈ దేశంలో హక్కుల కోసం కొట్లాడుతున్న మన దేశ పౌరులను మన దేశ పాలకులే ఎన్కౌంటర్ ల పేరుతో చంపుతుంటే ఈ దేశంలో శాంతి ఎక్కడ ఉందో వారి తెలపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వై శ్రీను ఎం వెంకటేశ్వర్లు మహేష్ నాగేష్ లక్ష్మి సుగుణ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 28న ముష్టికుంట్ల గ్రామంలో సిపిఐ బోనకల్ మండలం మహాసభ

**- సిపిఐ నాయకులు**

**బోనకల్, ప్రభాతవార్త :**

ఈనెల 28న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బోనకల్ మండల 17వ మహాసభలు మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో జరగనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు తెలిపారు . బోనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసేన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. నియోజకవర్గంలో ఒక్కసారి కూడా ఎమ్మెల్యే లేకపోయినా ఆనాటి నుండి నేటి వరకు పార్టీ కార్యకర్తలు మనోధైర్యంతో పనిచేస్తున్నారన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటం చేయాలన్న దృఢనిశ్చయంతో పార్టీ క్యాడర్ ఉన్నారు కాబట్టే గ్రామాలలో ఇంకా పార్టీ బతికి ఉందన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో సత్తా చాటటానికి పార్టీ క్యాడర్ ను సన్నద్ధం చేయటానికి ఈ మహాసభ ఉపయోగపడనున్నాయన్నారు. తెలంగాణ సాయుధరైతాంగ పోరాటంలో ఎందరినో అమరులను అందించిన బోనకల్ మండలం అన్నారు. బోనకల్లు మండలంలో వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. మండలంలో చాలామందికి రైతు రుణమాఫీ కాలేదన్నారు. రైతుబంధు రాని వారి వివరాలతో పాటు ఇతర సమస్యలను తెలుసుకొని పరిష్కారాలకై చర్చిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. 28న జరిగే ఈ మహాసభ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగమహేమంతరావు లతోపాటు జిల్లా సహాయ




కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మోలానా, రాష్ట్ర సమితి సభ్యులు , జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా సమితి సభ్యులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల నాయకులు మాతంగి శ్రీనివాస్, మహిళా సమాఖ్య నాయకురాలు మాతంగి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.





# రెవెన్యూ రికార్డులలో భూములు మాయం చేస్తున్న ప్రబుద్ధులు..

**- నా పొలం నాకు ఇప్పించండి మహాప్రభో...**

**- తాసిల్దార్‌ను వేడుకుంటున్న మాజీ వీఆర్‌ఓ.. ప్రభాకర్...**

**చింతకాని ప్రభాతవార్త మే 22 :**



రెవెన్యూ రికార్డులలో భూములను మటుమాయం చేస్తున్న ప్రబుద్ధులు నుంచి నా పొలం నాకు ఇప్పించండి మహాప్రభో అంటూ పాతర్లపాడు గ్రామానికి చెందిన మాజీ ప్రభుత్వ ఉద్యోగి (వీఆర్ఓ )నల్లమోతు ప్రభాకర్ చింతకాని తహసీల్దార్ ను వేడుకున్నారు. గురువారం మండల పరిధిలో చింతకాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లెవాడ రెవిన్యూ గ్రామంలో 1954, 55 సంవత్సరం కాలం నాటి నుండి నేటి వరకు సర్వే నంబర్ 66 లో నా తండ్రి నల్లమోతు వెంకయ్య ద్వారా నాకు వారసత్వంగా 6 ఎకరాల 32 కుంటలు వ్యవసాయ భూమి ఉందన్నారు... మాతో పాటుగా డిటో 66 సర్వే నెంబర్ లో నెల్లూరి రంగయ్య కు 6 ఎకరాల 32 కుంటలు భూమి ఉందని, నెల్లూరు రంగయ్య అనే రైతు దగ్గర నుండి కోల్లపున్నేని వసంతరావు అనే వ్యక్తి 6 ఎకరాల 32 కుంటలు భూమి కొనుగోలు చేశాడు అన్నారు. వసంతరావు దగ్గర నుండి 2014 15 సంవత్సరంలో గుగ్గిల సూర్య ప్రకాష్ 6 ఎకరాల 32 కుంటల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని గుగ్గిల సూర్య ప్రకాష్ కొనుగోలు చేసేంతవరకు 6 ఎకరాల 32 కుంటల భూమి అట్లాగే ఉన్నదని...కానీ 2015లో సాదా బైనమా ద్వారా గుగ్గిళ్ళ సూర్య ప్రకాష్ అనే వ్యక్తి అదే సర్వే నెంబర్ లో అదనంగా భూమి లేకపోయినా 1ఎకరం 32 కుంటలు భూమిని వక్రమార్గంలో పాసుబుక్ చేయించుకున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా ఎక్కించిన 1 ఎకరం 32 కుంటల భూమి నా 6 ఎకరాల 32 కుంటల భూమిలో నుంచి అక్రమంగా ప్రవేశించి నా భూమి లో సుమారు 1 ఎకరం 32 కుంటలు భూమిని దున్నుకుంటున్నాడని ఆయన ఆరోపించారు... తాసిల్దార్ స్పందించి మా యొక్క భూ సమస్యను పరిష్కరించి రెవెన్యూ రికార్డు లో గతంలో ఏ విధంగా అయితే ఎంత భూమి ఉందో అదే విధంగా క్షేత్రస్థాయిలో ఎవరైతే ఉన్నారో వారికి చెందాల్సిన ఆరు ఎకరాలు 32 కుంటల భూమిని వారికి కేటాయించి సర్వే ద్వారా అధికారులు మా భూమిని మాకు ఇప్పించాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## సర్వే చేయించి విచారిస్తాం...

**- తాసిల్దార్ కూరపాటి అనంతరాజు**

రెవెన్యూ రికార్డులలో భూములు మాయం చేస్తున్న ప్రబుద్ధులు అనే విషయంపై తాసిల్దార్ కూరపాటి అనంత రాజు ""వార్త "వివరణ కోరగా రేపల్లెవాడ రెవెన్యూ లో ఉన్న 66 సర్వే నెంబర్ లో ఉన్నటువంటి భూమిని మొత్తాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేయించి క్షేత్రస్థాయిలో ఎవరున్నారు.? ఏంటి అనే దానిమీద విచారించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తెలిపారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**- రైతుల అవగాహన సదస్సుకు హాజరైన శాస్త్రవేత్తలు**

**ప్రభాతవార్త ముదిగొండ :**

మండల పరిధిలోని పమ్మి రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అనే కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారు మరియు వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా వారి సహకారం తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. కే. రవి కుమార్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి మరియు అవసరం మేరకు రసాయనాల ను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి పంట మార్పిడిని పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి మరియు రసీదులను భద్రపరచండి కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా, డా. వి. చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త సాగు నీటిని ఆదా చేయండి బావితరాలకు అందించండి మరియు చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథి గా పాల్గొన్న మాజీ ఎంపీపీ సామినేని. హరిప్రసాద్, మాట్లాడుతూ పంట వైవిధ్యకరణ చేపట్టాలని ముఖ్యంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ వెటర్నరీ డాక్టర్. అశోక్ మాట్లాడుతూ పశువుల పెంపకం మరియు పశుగ్రాసం ఏ విదంగా పెంచుకోవాలో రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి విష్ణు మాట్లాడుతూ రైతులకు పామ్ ఆయిల్ సాగు పై,



ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం, సబ్సిడీ గురించి వివరించారు. రైతులు కూరగాయల పంటల సాగు వైపు మొగ్గు చూపాలని ఉద్యాన శాఖ అందిస్తున్న ప్రోత్సాహకల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ ఆఫీసర్, ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ నుండి విచ్చేసిన శ్రీమతి అరుణ.జ్యోతి శాస్త్రవేత్తల సలహాలు సూచనలను పాటించి అధిక దిగుబడులను పొందాలని తెలిపారు. అరుణ కుమారి వ్యవసాయ అధికారి, ఎఫ్ టి సి, ఖమ్మం రైతులు పత్తి మరియు వరి కొయ్యలను కాల్చడం పై అవగాహన మరియు విత్తనాలు కొన్నప్పటి రసీదు లను భద్రపారుచుకోవాల్సి న ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్య లో ముదిగొండ, పమ్మి క్లస్టర్ రైతులు పాల్గొని వారి సమస్యలకు, సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి సమాధానాలను తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత మాట్లాడుతూ రైతులు అవగాహన కార్యక్రమాలని సద్వినియోగ పరచు కావాలని, మేలైన దిగుబడులు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ లిఖిత నాల్గవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుగా మందడపు సేవలు ఆదర్శం

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

**మధిర మే 22 ప్రభాతవార్త :**

కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా పేద ప్రజల కష్టాలు గుర్తించి వారి పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కారానికి కృషి చేసిన మందడపు నాగేశ్వరావు ఆదర్శనీయుడని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. గురువారం మండల పరిధి మల్లవరం గ్రామంలో మాజీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మల్లవరం మాజీ ఎంపిటిసి మందడపు నాగేశ్వరావు నాలుగోవ వర్ధంతి మల్లవరం సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత సిపిఐ నాయకులు బీసీ కాలనీ, మల్లవరం సర్కిల్లో ఉన్న మందడపు నాగేశ్వరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మచ్చ వెంకటేశ్వరావు, నట్టు అశోక్ అధ్యక్షత జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, మల్లవరం ఎంపీటీసీగా




నాగేశ్వరావు యెనలేని సేవలందించారని, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం శ్రమించారన్నారు. అనునిత్యం పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసంపరితపించేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరావు, మందడపు రాణి, ఊట్ల కొండలరావు, ఎంఏ రహీం, మదుపల్లి లక్ష్మణ్ , మందడపు ధర్మ తేజ, జల్ల బ్రహ్మం, గ్రామ శాఖ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన సీఐ మురళి

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**ప్రభాతవార్త ముదిగొండ:**

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వద్దేపల్లి మురళి అన్నారు. పోలీస్ స్టేషన్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి, రాబోయే బక్రీద్ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ చెప్పారు. ఈసమావేశంలో సిపిఐ(ఎం) నాయకులు వేల్పుల భద్రయ్య, మంకెన




దామోదర్, బట్టు రాజు, మెట్టెల సతీష్, వేల్పుల లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బంక మల్లయ్య, ఎస్కె ఖాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అజ్గర్, బిజెపి మండల అధ్యక్షులు అల్లిక శ్రీకాంత్, పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు

**-జూన్ 2న ఇందిరమ్మ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు**
**-వెయ్యి మంది సర్వేయర్లకు జూన్‌లో శిక్షణ ప్రారంభం**
**-రైతులందరికీ రైతు భరోసా**
**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి**

కారేపల్లి మే 22 ప్రభాతవార్త :

భూభారతి చట్టంపై అవగాహన కల్పించే క్రమంలో జూన్ నెలలో మండల స్థాయి అధికారులతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలుపుతూ రాష్ట్రంలో ఇప్పటికే పూర్తయిన వెయ్యి ఇందిరమ్మ గృహాలకు జూన్ 2వ తేదీన గృహప్రవేశాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని



రాబోయే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేస్తామన్నారు. నిర్మాణ దశలో ఉన్న గృహాలకు ఇప్పటికే వారి అకౌంట్లో పైకం జమ చేశామన్నారు. రైతులకు ప్రయోజనం చేకూరుందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ధరణితో రైతులు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చట్టం తయారు చేశామన్నారు. రైతులకు రైతు భరోసా కింద సంవత్సరంలో ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అన్ని మండలాల్లో జూన్ నెలలో ఎమ్మార్వో స్థాయి అధికారులతో రైతు సదస్సులు నిర్వహిస్తామన్నారు. ప్రతి మండలానికి 8 మంది లైసెన్సుడు సర్వేయర్ల ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. వెయ్యి మంది సర్వేలకు జూన్ నెలలో రెండు నెలలపాటు ప్రత్యక్ష శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టం అమలు చేసే క్రమంలో జిపిఓల నియామకం త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాజీ మార్క్ సైడ్ వై చైర్మన్ బొర్రా రాజశేఖర్ ఇమ్మడి తిరుపతిరావు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత కంట కన్నీరే మిగిలేనా....?

**-కటింగ్ పేరుతో రైస్ మిల్లర్ల నిలువు దోపిడీ....?**
**-అకాల వర్షానికి తడుస్తున్న ధాన్యం బస్తాలు**
**-కాటాలు వేసి వారలు గడుస్తున్నా మిల్లులకు చేరని దుస్థితి**
**-చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**
**-దిక్కు తోచని దీన స్థితిలో అన్నదాత**

కొణిజర్ల మే 22 ప్రభాత వార్త:



అన్నదాతల రెక్కలు కష్టంతో ఆరుగాలం పండించిన ధాన్యంతో తమ కష్టాలనుండి వడ్డున పడి ఆనందపడతామనే కన్న కలలు,కాస్త ఓ ప్రక్క ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య ధోరణి,మరోపక్క కటింగ్ పేరుతో రైస్ మిల్లర్ల నిలువు దోపిడీ కి తోడు అకాల వర్షంతో తడుస్తున్న ధాన్యం బస్తాలు చూసి దిక్కు తోచని స్థితిలో రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నా కనికరం మరచి చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికార యంత్రాంగం తీరు కొణిజర్ల మండల అన్నదాతలు ఆవేదనతో కన్నీళ్లు పెట్టి మొరపెడుతున్న తీరు నేడుంది.. వివరాల్లోకెళితే మండల పరిధిలోగల తనికెళ్ళ గ్రామంలో రైతులు తమ వరి దాన్యాన్ని కల్లాలకు తరలించి అనంతరం అధికారులు తేమ శాతం చూసి కాటాలు వేసి మిల్లులకు తరలిస్తామని చెప్పిన సంబందిత అధికారులు,



తరలించకుండా వారలు తరబడి సుమారు ఇరవై రోజులు పైబడి రైతులు ఎదురు చూస్తున్నా పట్టింపు కరువైనట్లై మిల్లర్ల కు చేరని దుస్థితి నేడుండడంతో , దానికి తోడు ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు ఎక్కడికక్కడ ధాన్యం బస్తాలు తడుస్తున్నడంతో ,రైతులు దిక్కు తోచక అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న కనికరం చూపట్లేదని వాపోతున్నారు. ఇదిలా ఉండగా మరో ప్రక్క రైస్ మిల్లర్లు క్వింటా దాన్యానికి పది కేజీలు చొప్పున కటింగ్ పెడుతూ రైతులకు కుచ్చు టోపీ పెడుతున్నా చూసి చూడనట్టు,పర్యవేక్షణ మరిచిన వైనం అధికారుల తీరు ఉందని రైతులు ఆవేదన చెందుతున్న దుస్థితి ఉంది.

**-కటింగ్ పేరుతో రైస్ మిల్లర్ల నిలువు దోపిడీ... రైతు రాంబాబు**

రైతులు పండించిన ధాన్యం , తడిచినా,మరే విధమైన ఇబ్బంది ఉన్నా ఎటువంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేసి మిల్లర్లు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించి రైస్ మిల్లర్లకు ఆదేశాలు



జారీ చేసినా ఏమాత్రం పట్టింపు లేకుండా ఒక్కో కింటాకు 10 కేజీల చొప్పున కటింగ్ పెట్టి నిలువునా దోచుకుంటున్నారని,ఇట్టి విషయాన్ని ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్నా చూసి చూడనట్టు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతూ, రెక్కలరిగేలా ఆరుగారా శ్రమించి పండించిన ధాన్యంతో తమ అప్పులు తీరి కడుపునింపుకుందామన్న ఆశలు,కాస్త అధికారులు నిర్లక్ష్యం కి తోడు, రైస్ మిల్లర్ల దోపిడీతో అప్పుల ఊబిలో ఉంటూ,కన్నీల్లే మిగులుతున్నాయని ఆవేదన చెందుతున్నాడు. ఏది ఏమైనా ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి కల్లాల్లో ఉన్నా రైతుల ధాన్యం తడవకుండా, మిల్లర్లకు తరలించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, మే 22 - ప్రభాతవార్త:

భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతి గదులు, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 426



అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ మరియు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కోసం అవసరమైన ప్రొజెక్టర్లు, బోర్డులు తదితర అన్ని పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకమని కాబట్టి శిక్షణ తరగతులలో అభ్యర్థులకు భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాలల ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్ మరియు మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొద్దు నిద్ర..... !

**-అధికారులు పనిలో నిమగ్నం**

**-అటెండర్ నిద్దరలో నిమగ్నం**



డ్యూటీ లో ఉండి నిద్రపోతున్న అటెండర్

చంద్రుగొండ ప్రభాతవార్త :

ఏమిటి మొద్దు నిద్ర....! ఆఫీసులో అటెండర్ ఏనా , ఆఫీస్ అంతా ఇలాగే నిద్రలో మునిగి తేలుతుందా... రౌతు కొద్దీ గుర్రం అన్నట్లు అధికారిని బట్టి అటెండర్.. అంటూ ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.... డ్యూటీ టైం లో నిద్రపోతే పైఅధికారులతో చివాట్లు భయం ఎంత మాత్రం కనిపించడం లేదు.... చంద్రుగొండ మండల ఎంపీడీవో కార్యాలయంలో అన్ని వింత ఘటనలే జరుగుతున్నాయి. అధికారుల అమాయకత్వాన్ని అలుసుగా తీసుకున్న కింద స్థాయి సిబ్బంది కొందరు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ అధికారులకు చెడ్డ పేరు తెస్తూ, అభాసుపాలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ మధ్యాహ్నం కునుకుతీస్తూ ప్రభాతవార్త కంటపడిన ఘటన చోటు చేసుకున్నది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అవకాశం కల్పిస్తూ రాజీవ్ యువ వికాసం పథకం కు గత నెలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న అప్లికేషన్లను అర్హులను ఎంపిక చేసి జూన్ మొదటి వారంలో



దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

లబ్ధిదారులకు యూనిట్లు అందజేసే అందుకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అధికారులు హడావుడిగా పనులు చేస్తూ అధికారుల అన్న సంగతే మరిచి తానే స్వయంగా అప్లికేషన్లను పరిశీలించి కంప్యూటర్ ఆపరేటర్ తో అప్లోడ్ చేస్తుండగా అదే ఆఫీసులో పనిచేస్తున్న అటెండర్ మాత్రం మధ్యాహ్నం హాయిగా నిద్రలో నిమగ్నమై ప్రభాత వార్త కంట పడినది. గురువారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లిన ప్రభాత వార్త ప్రతినిధికి నిద్రపోతున్న అటెండర్ దర్శనం ఇచ్చారు. ఇంకొంచెం ముందుకు వెళ్లగా సిబ్బందితో పని చేయించవలసిన అధికారే కంప్యూటర్ ఆపరేటర్ తో కలిసి రాజీవ్ వికాసం అప్లికేషన్లు పరిశీలిస్తున్నారు. సిబ్బంది చేయవలసిన పనులు మీరే చేస్తున్నారు అన్న మాటకు.... సిబ్బందితో పెట్టుకుంటే పై అధికారుల చెప్పిన సమయానికి పూర్తి చేయలేము అందుకే స్వయంగా నేను కూడా చేయవలసి వస్తుంది అన్నారు. ఇకపోతే కార్యాలయంలో మొత్తం ముగ్గురు అటెండర్లు వేల రూపాయలు ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ఉండగా ఒకరు ఆఫీస్ పనిపై బైటికి వెళ్ళగా మరొకరు సెలవు పెట్టగా ఉన్న ఒక్క అటెండర్ మాత్రం నాకేమి సంబంధం లేదు అన్నట్లుగా సాఫీగా నిద్రపోతున్నారు. ఇలా నిద్రపోతూ విధులు నిర్వహిస్తున్న అమ్మగారి జీతం ఎంతో తెలిస్తే మండల ప్రజలు షాక్ అవుతారు. అక్షరాల 60 వేల రూపాయలు పై మాటేనట..... ఇలాంటి వారి వల్లనే మండల స్థాయి అధికారులు అభాస పాలవుతున్నట్లు తెలుస్తుంది.

# పర్ణశాల రామయ్య దేవాలయానికి పోటెత్తిన భక్తజనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల దేవస్థానంకు భక్తులు పోటెత్తారు. అర్చకస్వాములు ఉదయమే దేవాలయ తలుపులు తెరిచి శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా పవిత్ర గోదావరి నది నుండి తీర్థ బిందెతో జలమును తీసుకుని వచ్చి పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. జయంతి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా హనుమాన్ దీక్షను తీసుకున్న దీక్షాపరులు వివిధ ప్రాంతముల విచ్చేసి అధిక సంఖ్యలో పర్ణశాల క్షేత్రమును దర్శించి దీక్షా విరమణ గావించారు. ఆలయ క్యూలైన్లు మొత్తం భక్తజనంతో కిక్కిరిసి జైశ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం మొత్తం మారుమ్రోగింది. విచ్చేసిన భక్తులందరికీ స్వామి వారి లడ్డూ ప్రసాదం, పులిహోర ప్రసాదాన్ని అందజేశారు. సుమారు 25 వేలు వరకు భక్తులు విచ్చేసినట్లుగా ఆలయ అధికారులు అంచనా వేశారు.



# ఎన్ కౌంటర్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

## -విలేకరుల సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల డిమాండ్

ఖమ్మం, మే 22, ప్రభాత వార్త:
దండకారణ్యం నారాయణపూర్, బస్తర్ లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో అమరులైన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు బసవరాజ్ తో పాటు మరో 26 మంది ఎన్కౌంటర్ పైన సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు, మేధావులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంచికంటి భవన్లో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు, మేధావులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యామ్నాయ పౌర సమూహం(సిసిపి)నాయకులు కాకి భాస్కర్, రవి మారుత్, డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి, పౌర హక్కుల సంఘం



రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, తుడుం దెబ్బ నాయకులు రమనాల లక్ష్మయ్య, ప్రజా ఫ్రంట్ నాయకులు సంజీవరావులు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా మావోయిస్టు పార్టీ మేము కాల్పుల విరమణ ప్రకటించాం, శాంతి చర్చలకు రావడానికి సిద్ధంగా ఉన్నామని, కాల్పుల విరమణలో ఉన్న మావోయిస్టుల మీద యుద్ధం చేయడానికి ఎలా వస్తారని, కచ్చితంగా ఇది ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా చేసిన హత్యలని పేర్కొన్నారు. మధ్య భారతదేశంలో ఉన్న ఖనిజ సంపదంతా బడా కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెట్టడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసులపై దాడులు చేస్తూ చంపేస్తున్నారని విమర్శించారు. భారత్ పాకిస్తాన్ బోర్డర్ లో ఉండాల్సినటువంటి డ్రోన్లు, పారా మిలిటరీ బలగాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నరమేదాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఈ దేశ ప్రధానమంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా ఎన్కౌంటర్ పై స్పందించి మేము విజయం సాధించాం అని గొప్పగా చెప్పుకోవడం దిగజారుడుతనమన్నారు. ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులని, మావోయిస్టులని ఎన్కౌంటర్ పేరుతో చంపి వీరత్వం అనుకోవడం చేతకానితనమన్నారు. ఆదివాసులపై నరమేధాన్ని సృష్టించి కర్రెగుట్టలపైన జాతీయజెండాతో సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి దేశ పౌరులను కాల్చి చంపితే పట్టుకోవడం చేతకాదు కానీ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కేశవరావును నిర్దాక్షిణ్యంగా పట్టుకొచ్చి చిత్రహింసలు పెట్టి ఎన్కౌంటర్ పేరుతో హత్య చేసే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారన్నారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యతిరేక పరిపాలన చేస్తున్న ఈ మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, సిపిఐ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు, మాస్ లైన్ జిల్లా నాయకులు సి.వై పుల్లయ్య, ఝాన్సీ, న్యూడెమోక్రసీ నాయకులు మోహన్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్, జార్జి రెడ్డి పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సురేష్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు నరేందర్, అశోక్ పాల్గొన్నారు.




# ఘనంగా హనుమాన్ జయంతి

ఖమ్మం కల్చరల్ మే22 ప్రభాత వార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఊరువాడలలో వెలిసిన ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు అన్నదానాలు నిర్వహించారు. ఖమ్మం శ్రీ ప్రభాత్ టాకీస్ రోడ్ రామాలయం ఎదురుగా ఉన్న భక్తాంజనేయ స్వామివారి దేవాలయం లో హనుమజ్జయంతి సందర్భంగా భక్తాంజనేయ స్వామివారికి ఉదయం 6 గంటలకు శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి విశేష ద్రవ్యములతో అభిషేకము , 8 గంటలకు విశేషాలంకరణ , మన్యసూక్త పారాయణం , 9 గంటలకు విశేష నాగవల్లి పుష్పార్చన , 9:30 గంటలకు మంగళహారతి , మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం , మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద వితరణ జరిగిందని ఆలయం ప్రధాన అర్చకులు శ్రీ గట్టు హరీష్ శర్మ తెలిపారు . ఏసీపి రమణమూర్తి , వన్టౌన్ సిఐ కరుణాకర్ , ట్రాఫిక్ సీఐ పాల్గొని భక్తాంజనేయ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్ , సురేష్ , వంశీకృష్ణ , శ్రీకాంత్ , శ్రీనివాస్ , వసంత కుమార్ , దత్తు తదితరులు పాల్గొన్నారు .

# భద్రాద్రి రామయ్య సేవలో ఎమ్మెల్సీ మధుసూదనాచారి, బీఆర్ఎస్ నేత రాకేష్‌రెడ్డి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :





గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామిని తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ప్రస్తుత శాసన మండలి సభ్యులు సిరికొండ మధుసూదనా చారి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారి మూలవిరాట్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు. రామోజు రాముడు, తదితరులు ఉన్నారు.

# అమర జవాన్ల కోసం గ్రానైట్ మార్కర్స్ అసోసియేషన్ వితరణ

## -కలెక్టర్ కు విరాళం అందించిన నాయకులు

ఖమ్మం మే 22, ప్రభాతవార్త:



ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సభ్యులు, గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కలిసి ఇటీవల ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో అమరులైన జవాన్లకు తమ వంతుగా కొంత విరాళాన్ని అందజేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో రూ. 30,000 చెక్కును కలెక్టర్కు అందజేశారు. మొన్న పాకిస్తాన్ భారత్ మధ్య సింధూర్ ఆపరేషన్ పేరుతో యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల సహాయార్థం సంఘం తరఫున గౌరవ సలహాదారులు నరేందర్ సలహా మేరకు సభ్యులు దేశం మీద ఉన్న గౌరవంతో కొంతమంది వారి యొక్క వ్యక్తిగత అమోంట్ ఇవ్వడం జరిగింది. అవి కాకుండా మరికొంత సంఘం తరఫున నువ్వు నావత్ కిషన్ , ఎస్ కే జానీ , వెంపటి వెంకటేశ్వర్లు , నాగ మల్లేశ్వర రెడ్డి గారు, ఉట్ల రఘు , గోవిందు భద్రం , వడ్లకొండ శ్రీనివాస్ , సంఘం సభ్యులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# డంపింగ్ యార్డ్, ఫ్రీడమ్ పార్క్ నందు సంచుల పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్ మే 22 ప్రభాతవార్త



అమృత్ మిత్ర వాటర్ ఫర్ ఉమెన్ (ఎస్ ఎస్ జి) సంఘ సభ్యులకు రెండు సంవత్సరాల పాటు మొక్కలను సంరక్షించే ప్రాంతాలలో అమృత్ మిత్ర లకు ఒక నోట్ పుస్తకము ఒకచేతి సంచి ఒక వాటర్ బాటిల్ను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారి చేతుల మీదుగా గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు 60,59,53 డివిజన్ కార్పొరేటర్లు బందే నిరంజన్, పగడాల శ్రీవిద్య, బట్ట పోతుల సతీష్, ఆర్టికల్చర్ ఆఫీసర్ రాధిక, ఏవో శ్రీకాంత్ మెప్మా డి ఎం సి, సుజాత ఏఎంసి సుజాత, ఏ ఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పోలీసు అమరుల కుటుంబాలకు చేయూత

క్రైమ్ ఖమ్మం మే 22 ప్రభాతవార్త :



పోలీసు అమరుల కుటుంబాలకు చేయూత అందిస్తామని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు భరోసా ఇచ్చారు, విధి నిర్వహణలో అనారోగ్యంతో ఇటీవల ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళు మృతి చెందారు, మహిళా పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ కే తిరుమల్ రావు, ఆర్మీ రిజర్వుడు హెడ్ కానిస్టేబుల్ జై కృష్ణ మృత్యువాత పడ్డారు, గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఒక్కొక్క కుటుంబానికి రూ 7,99,000 లక్షల చొప్పున భద్రత ఎక్స్రేషన్ చెక్కులను ఇరువురికి స్వయంగా అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ శాఖా పరంగా ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించడానికి పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు, పోలీసు కుటుంబాలను అన్నివేళలా ఆదుకుంటామని ఎవరు అధైర్య పడవద్దు అని మేము సైతం మీ వెంటే ఉంటామని తెలిపారు.

# చాలీసా పుస్తకాల వితరణ కార్యక్రమం

ఖమ్మం కల్చరల్ మే 22 ప్రభాతవార్త:



హనుమత్ జయంతి పర్వదిన సందర్భంగా ఖమ్మం లోని పి సి కె తోట, 36వ డివిజన్ నందు గల స్వయంభు పంచముఖ శ్రీ బాలాంజనేయ స్వామి (వల్లాల వారి తోట) దేవాలయములో వేద విజ్ఞాన సమితి ట్రస్ట్, ఖమ్మం శాఖ వారి ఆధ్వర్యంలో భక్తులకు హనుమాన్ చాలీసా పుస్తక ప్రసాదములను వితరణ చేయడమైనది. ఈ ట్రస్ట్ వారి ద్వారా వివిధ పండుగలు, పర్వదినములు, విశేషమైన మాసములలో ప్రజలలో దైవభక్తి, ఆధ్యాత్మికత ను పెంపొందించుట కొరకు వివిధ రకములుగా సుందరకాండ, సౌందర్య లహరి, దేవి ఖడ్గమాలా, లలిత, విష్ణు, వినాయక సహస్ర, అష్టోత్తర నామములు కలిగి, వాటిని పారాయణం చేయుటకు వీలుగా తెలుగులో ప్రచురణ చేసి మహిళ భక్తులకు ఉచిత పుస్తక ప్రసాదములను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో సమితి సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహరావు, పల్లా లింగయ్య, బొగ్గారపు నరసింహ రావు, సుంకర యెల్లారావు, పులిపాటి సంపత్ కుమార్, దేవరశెట్టి రామారావు, ఇనుగుర్తి నాగరాజు, సూరినేటి మల్లేశం లతో పాటు దేవాలయ కమిటీ ఛైర్మన్ వల్లాల విశ్వేశ్వర రావు, వల్లాల వంశీకృష్ణ, అర్చకులు శ్రీ ముడుంబై పవన కుమారాచార్యులు, తదితర భక్తులు పాల్గొన్నారు.

# అశోక్ మరణం బాధాకరం

## శెట్టి రంగారావు

ఖమ్మం కార్పొరేషన్ మే 22 ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన సత్తూరి యాదగిరి పెద్ద కుమారుడు అశోక్ అకాల మరణం పట్ల కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకుడు శెట్టి రంగారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అశోక్ తనకు 20 ఏండ్లుగా తెలుసునని,మంచి భవిష్యత్తు ఉన్న ఆయన అకాల మృత్యువుకు లోనవ్వడం బాధాకరమన్నారు. అశోక్ తండ్రి యాదగిరి,తల్లి సుజాత, భార్య,పిల్లలను రంగారావు ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన తహశీల్దార్ నరేష్

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



మణుగూరు తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అద్దంకి నరేష్ మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చే విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిలుగు విత్తనాల పంపిణీ

**- విత్తనాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 22 :



మండల పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘం చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పచ్చిరొట్ట,జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతీ ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని దేశం లో ఎక్కడ లేని విదంగా ఒక్క తెలంగాణ ర్నాష్ట్ర లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సోదరులకు రెండు లక్షల రూపాయలు ఏకకాలం లో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు,ఏవో చటార్జి,ఏఈఓ రమాదేవి, సీఈఓ వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించాలని ధర్నా

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 22 :

అశ్వాపురం మండలంలోని ప్రజా సమస్యలపై స్థానిక ఎంపీడీవో,ఎమ్మార్వో కార్యాలయాల వద్ద సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే చేసి సమస్యలపై ఎంపీడీవో కి తహశీల్దార్ కి ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ఇన్చార్జి రెపకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలం లోని ప్రతి గ్రామములో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,మండలం లో సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేసిన సర్వే సమస్యలన్నీ అధికారులు దృష్టికి తీసుకుపోవడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాయం నరసింహారావు, రైతు సంఘం మండల నాయకులు మండేపూడి సాంబశివరావు, పినికేసి సుధాకర్ రెడ్డి, పగడాల అశోక రెడ్డి,కార్మిక సంఘం మండల నాయకులు దండి రాములు, కనితి సీతమ్మ, ఎం.సీతమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## అన్నివర్గాల పేదలకు ప్రభుత్వపథకాలు అందేలా కృషిచేస్తా

**- మణుగూరు మున్సిపాలిటీలో రూ.55లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



అన్నివర్గాల పేదప్రజలకు కాంగ్రెస్‌ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాలు అందేవిధంగా కృషిచేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మున్సిపాలిటీలోని బాపనకుంట గ్రామంలో రూ.55లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనచేసి మాట్లాడారు. మున్సిపాలిటీలో పారిశుధ్యలోపానికి కారణమయ్యె డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కృషిచేస్తున్నట్లు, పెద్దఎత్తున నిధులు ఖర్చుచేయడం జరుగుతుందన్నారు. పనులను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లులేని పేద కుటుంబాలకు ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాద్, ఏఈ సత్య, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, శివసైదులు, కూచిపూడి బాబు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఆపరేటర్లకు ఇంటర్వ్యూలు

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ బేస్‌వర్క్‌షాప్ నందు కొత్తగూడెం రీజియన్ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ట్రైనీ ఆపరేటర్లకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 32మంది ట్రైనీ ఈపీ ఆపరేటర్లకు గ్రేడ్ డీ పదోన్నతి కొరకు పరీక్షలు మరియు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఏరియా అధికారప్రతినిధి ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుదర్శన్‌రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, ఈఈ సతీష్, రాంబాబు, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకపత్రాలు అందజేత

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన సింగరేణి ఉద్యోగ కుటుంబాలకు చెందిన డిపెండెంట్లు 8మంది అభ్యర్థులకు గురువారం ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా కారుణ్యనియామక ఉద్యోగ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు రామనర్సయ్య, వి.కృష్ణంరాజు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్‌పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షునిగా వేర్పుల సురేష్

మణుగూరు, ప్రభాతవార్త, మే22 :



మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా వేర్పుల సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నికచేసినట్లు ఆపార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేర్పుల సురేష్ మాట్లాడుతూ తనను ఎన్నిక చేసినందుకు ప్రత్యేకంగా పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగాకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, పార్టీ జిల్లా, మండల అధ్యక్షుల అదేశాల ప్రకారం పార్టీ కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, మండల పార్టీ నాయకులు వట్టం రాంబాబు, ఆవుల నర్సింహారావు, జావిద్‌పాష, ముద్దంగుల కృష్ణ, రామకోటి, దామల్ల దయాకర్, రాంబాబు, డేగల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జైశ్రీఆంజనేయం..

**- మణుగూరులో ఘనంగా హనుమాన్ జయంతి**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :

మణుగూరు మండలంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నందు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయం వద్ద భక్తజనం పోటెత్తారు. శ్రీఆంజనేయం, జైప్రసన్నాంజనేయం, జైశ్రీరామ్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హనుమంతుని దయవలన ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరిపై హనుమాన్ దీవెనలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తొలుత హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆంజేయస్వామికి పాలాభిషేకం నిర్వహించి ఆశీర్వాదం అందుకున్నారు. మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌లు అంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు మట్టా నర్సిరెడ్డి, సెక్రెటరీ చిక్కెం నాని, కోశాధికారి ఊట్కూరి సత్యనారాయణ, వల్లభనేని నాగేశ్వరరావు, మాదాసు అరవింద్‌కుమార్, సముద్రాల నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, భాస్కర్, అర్చకులు రాకేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సేవా సమితి స్టాల్‌ను సందర్శించిన ప్రపంచ సుందరీమణులు

**- సేవా సమితి ఉత్పత్తులపై ప్రశంసలు**

**కొత్తగూడెం, మే 22 – ప్రభాతవార్త:**

2025 ప్రపంచ అందాల పోటీల నేపథ్యంలో గురువారం హైదరాబాద్ లోని శిల్పారామాన్ని సందర్శించిన అనంతరం ప్రపంచ సుందరీమణులు పక్కనే ఉన్న ఇందిరా మహిళా శక్తి బజారును సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి స్వయం ఉత్పత్తిదారుల వస్తు విక్రయశాలను కూడా వారు సందర్శించారు. వివిధ ఏరియాల నుండి సింగరేణి సేవా సమితిలో శిక్షణ పొందిన మహిళలు తయారుచేసి విక్రయశాలలో ఉంచిన బ్యాగులు, చేతి పర్సులు, మగ్గం వర్క్ చేసిన దుస్తులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విక్రయశాలలో ఉన్న స్వయం ఉత్పత్తి యూనిట్ల మహిళలతో ముచ్చటించి సెల్ఫీలు దిగారు. వివిధ ఉత్పత్తుల తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు చక్కగా ఉన్నాయి అంటూ ప్రశంసలు కురిపించారు. ప్రపంచ స్థాయి సుందరీమణుల నుంచి ప్రశంసలు అందుకోవడం మాకు గర్వకారణమని సమితి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ ఇప్పించి



స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించిన సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పించిన సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ కు స్టాల్ లో ఉన్న సేవా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మారుమూల ప్రాంతంలో ఉన్న తమకు హైదరాబాద్లో స్టాల్ తో పాటు వసతి , రవాణా సదుపాయాన్ని కల్పించడమే కాకుండా ప్రపంచ సుందరీ మణుల ను ఇక్కడకు తీసుకొచ్చి తమ ఉత్పత్తులకు ప్రచారం కల్పించిన సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# హెచ్‌టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థకు శ్రీకారం

**- విద్యుత్‌శాఖ ఎస్ఈ మహేందర్**

**కొత్తగూడెం, మే 22 – ప్రభాతవార్త:**

వినియోగదారుల హెచ్.టి. 11 కెవి, 33 కెవి ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ తెలిపారు.హెచ్.టి. 11 కెవి, 33 కెవి, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా 11 కెవి వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి. ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 కెవి వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు. ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ (యూడీఐ) ఉత్పన్నమవుతుంది. అలా వచ్చిన కొత్త దరఖాస్తులు సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ఏడీఈ/కమర్షియల్‌లు అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు.

దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11కెవి, 33కెవి ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని, ఏడీఈ/కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారు. 33కెవి, ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు.

ఇక 33కేవీ ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్‌లైన్‌లో సంబంధిత సీఈ/కమర్షియల్ అండ్ ఆర్ఏసీ/టీజీ ట్రాన్స్ కోకి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుంది.11కెవి వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు రిమార్కులు వినియోగదారునికి ఎస్ఎంఎస్ రూపేణా పంపబడుతుంది. అలాగే 33 కెవి, ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు. దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడు ఎస్ఎంఎస్ రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

**- అభినందించిన జిల్లా బాక్సింగ్ ప్యాట్రాన్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, మే 22 – ప్రభాతవార్త:**

ఈనెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మంచిర్యాల జిల్లాలో జరగనున్న టైసన్ కప్ ఓపెన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును గురువారం బాక్సింగ్ జిల్లా ప్యాట్రన్ యెర్రా కామేష్ ప్రకటించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల 1వ తేదీ నుండి స్థానిక ప్రగతి మైదానంలో జరుగుతున్న బాక్సింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో జరిగే బాక్సింగ్ పోటీలలో భాగంగా సబ్ జూనియర్స్ విభాగం నుండి గోనెల నిశాంత్ కుమార్,దాసరి హేమంత్,రాచకట్ల వినయ్,బొల్లోజు మహేశ్, ఆముదాల విజయ్ భాగ్యేష్ మరియు జూనియర్ విభాగం నుండి జిజుల అజిత్,జూనియర్ విభాగం నుండి గోనెల అక్షయ్ కుమార్ లను ఎంపిక చేసినట్టు తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు మంచిర్యాలలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోవాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా జనరల్ సెక్రటరీ వై.శివ సుబ్రమణ్యం,ఉపాధ్యక్షులు,నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్,పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమీఉద్దిన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా,యెర్రా ధనుంజయ్,సుహాష్ అద్వైత్, తదితరులు పాల్గొన్నారు.



## చర్ల పీఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేష్

**చర్ల, మే 22 – ప్రభాతవార్త:**




చర్ల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా రాసమల్ల సురేష్ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెం ఓఎస్డీ కార్యాలయంలో హెచ్‌సీగా పనిచేస్తున్న ఆయన రిలీవ్ అయ్యారు. దీంతో చర్ల పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. మొత్తం 14 మందిని రిలీవ్ చేయగా అందులో నలుగురు హెడ్ కానిస్టేబుళ్లుగా చేరారు. దీంతో నూతనంగా బాధ్యతలు చేపట్టిన హెచ్‌సీ రాసమల్ల సురేష్‌ను సీఐ రాజువర్మ, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

**పెనుబల్లి, మే 22, ప్రభాతవార్త**

హనుమాన్ జయంతి వేడుకలు గురువారం మండల వ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాల్లో ఘనంగా నిర్వహించారు. వియం బంజర్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయం నందు జరుగుతున్న ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా గురువారం చివరి రోజు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండి హనుమాన్ ఛాలీసా పారాయణం నిర్వహించారు. ప్రత్యేకపూజా కార్యక్రమాల అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసమే రజితోత్సవం..

**- టీజేఎఫ్ పోస్టర్ ఆవిష్కరణలో కల్లోజి**

**ఇల్లందు టౌన్, మే 22, ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం(గిరినీ. బీ143) నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసమే టీజేఎఫ్ రజోత్సవాలను నిర్వహిస్తున్నదని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాదులో ఈ నెల 31న, జలవిహార్ లో జరగనున్న టీజేఎఫ్ 25 వసంతాల రజతోత్సవ పోస్టర్లు ప్రెస్ క్లబ్లో ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 మే 31న, ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం రాష్ట్రం సాధించేవరకు అనేక సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులనే నినాదం పుట్టిన ఒరుగల్లు చైతన్యాన్ని మరోసారి చూపించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి చారిత్రక నేపథ్యం కలిగిన టీజేఎఫ్ రజోత్సవ సంబరాలను జయప్రదం చేసేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి షఫీ, తెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, నాయకులు రాజ్ కుమార్, గుర్రం రాజేష్, సిరికొండ ప్రసాద్, మధు, ఎస్. రాజేష్, ఇల్లందుల నాగేశ్వరరావు, శేషు, రాజశేఖర్, సంతోష్, డానియల్, నందు, రవి, సురేంద్రబాబు, విజ్ఞాన్, చాంద్, సురేష్, రాజేష్, వీరన్న తదితరులు ఉన్నారు.

## రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన కల్లోజి



**ఇల్లందు టౌన్, మే 22, ప్రభాతవార్త:**

పట్టణానికి చెందిన విలేకరి బత్తుల రాధాకృష్ణ కుటుంబాన్ని టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, సంఘ నాయకులు గురువారం పరామర్శించారు. ఇటీవల రాధాకృష్ణ తల్లి అనారోగ్యంతో మరణించగా రాధాకృష్ణ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మరణాన్ని చింతిస్తూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, టీజేఎఫ్ జిల్లా కార్యదర్శి షఫీ, నాయకులు రాజ్ కుమార్, రాజేష్, ప్రసాద్, మధు, రాజేశ్వరరావు, రాజశేఖర్, నందు, విజ్ఞాన్ తదితరులు ఉన్నారు.

## పొట్ట వెంకటేశ్వరావుని పరామర్శించిన పోదేం

దమ్మపేట రూరల్, మే 22 ప్రభాతవార్త :



మండల పరిధిలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్ట వెంకటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దమ్మపేట యూత్ అధ్యక్షుడు కాకా రమేష్ ద్వారా విషం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య బాధితుని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు రూ:5000/ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ పెనుబల్లి రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాక ప్రసాద్, కొండూరు ప్రసాద్, సోయం ముత్యాలరావు, మోకాళ్ళ గురుమూర్తి ,తాటి రాము, కొండ్రు శ్రావణ్ , గంగరాజు, కోరం జయంత్, కొండ్రు సాయి, సోయం వెంకటేశ్వరరావు , కోరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పర్స సత్యనారాయణ 10వ వర్ధంతి

దమ్మపేట, మే 22 ప్రభాతవార్త:



కార్మిక ఉద్యమ సాయుధ రైతంగా పోరాట యోధులు పర్స సత్యనారాయణ 10వ వర్ధంతి స్థానిక జీసిసి ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ తను పనిచేస్తున్న సింగరేణిలో కార్మికుల కష్టానికి తగ్గ వేతనంకై యాజమాన్యంతో కొట్లాడి కార్మికుల పక్షాన నిలబడ్డ కార్మిక నాయకుడని, విధానాల పట్ల నిబద్ధత కలిగిన ఆదర్శనేతగా తన జీవితంతా కార్మిక ఉద్యమానికి అంకితమై పనిచేశారని అన్నారు. సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్న సందర్భంలో తను నమ్ముకున్న కష్టజీవుల సిద్ధాంతం నుండి ఒక అడుగు కూడా ఏనాడు వెనక్కు వేయలేదని అన్నారు. పర్స సత్యనారాయణ ఉద్యమ స్ఫూర్తితో కార్మిక చట్టాలు అమలు కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక ఉద్యమాలు నిర్మించడమే పర్స సత్యనారాయణకు అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జయలక్ష్మి, కుమారి, కొర్రాజులు, యశోద తదితరులు పాల్గొన్నారు.

## సైబర్‌క్రైమ్‌పై అవగాహన కల్పించిన సిఐ నాగరాజు

అశ్వారావుపేట టౌన్, మే 22 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో స్థానిక సిఐ నాగరాజు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు సైబర్‌క్రైమ్ సెక్యూరిటీపై ఉపాధ్యాయులకు శిక్షణలో వివరించారు. అనంతరం సిఐ నాగరాజును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

దమ్మపేట రూరల్, మే 22 ప్రభాతవార్త :



హనుమాన్ జయంతి వేడుకలను దమ్మపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిసిసి కార్యాలయం వద్ద శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం లో గురువారం తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ స్థానాధిపతి చామర్తి సాయిప్రసాద్ శాస్త్రి ఆంజనేయ స్వామికి తామర పువ్వులు, తమలపాకులు, సింధూరంతో విశేష అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు, పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, ధారా యుగంధర్, దమ్మపేట ప్రెస్ క్లబ్ చైర్మన్ అక్కం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తోట మల్లేశ్వర రావు, సహాయ కార్యదర్శి గట్ల శ్రీనివాస్, పిట్టల రాంబాబు, జిసిసి మేనేజర్ పాపారావు, లక్ష్మణ్ నాయక్, యార్లగడ్డ పోలా రావు, మాడా లక్ష్మీనారాయణ, భవిరిశెట్టి రాము, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దమ్మపేట జయలక్ష్మి థియేటర్ వద్ద నుండి మందలపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిసిసి మేనేజర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హామాలి వర్కర్స్ యూనియన్ బోగి సత్యం, రొయ్యల ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు మాడ హరికృష్ణ, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, బహదూర్, చారుగుండ్ల ప్రదీప్, దొడ్డ వినోద్, గొర్రపాటి చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఖమ్మం కరపత్రం ఆవిష్కరణ

దమ్మపేట రూరల్, మే 22 ప్రభాతవార్త :

గిరిజన హక్కుల సాధనకై ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి ఉద్యమ కార్యచరణ సభను జయప్రదం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ గురువారం మండల పరిధిలోని నాగుపల్లిలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 8వ తేదీ ఖమ్మం ఐఎంఏ హాల్లో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో లంబాడి హక్కుల కోసం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే తెలంగాణలో ప్రభుత్వము నిర్వహించిన కుల గణన లో లంబాడీల జనాభాను బహిర్గతం చేయాలని, గోర్ గోలి భాషను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలన్నారు. ఎస్టీల 10 శాతం రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం 7.5 నుండి 14 శాతానికి పెంచాలని శ్రీ సేవాలాల్ జయంతిని ఐక్యత సెలవు దినంగా కాకుండా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి పోడు భూములకు పట్టాలు అందించాలన్నారు. ప్రభుత్వం ద్వారా జారీ చేసిన జీవోను అనుసరించి ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో 100 రిజర్వేషన్లు అమలు చేయాలని, మైదాన ప్రాంతంలో ఎస్టీ, గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్టీ తండాల గ్రామపంచాయతీల రెవెన్యూ పంచాయతీగా గుర్తించి ఎస్టీల కోసం కేటాయించాలన్నారు. పెండింగ్లో ఉన్న ట్రైకార్ రుణాలకు నిధులు తక్షణమే చేయాలని, నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై ఖమ్మంలో ఏర్పాటు చేసిన సభకు గిరిజన ప్రజలు మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంతుల్య నాయక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్, అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు హనుమంతు నాయక్, కిరణ్ నాయక్, లోకేష్ నాయక్, గోపాల్ నాయక్ ,అభి నాయక్, చంద్రనాయక్, రామారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## శోభాయమానంగా హనుమాన్ శోభాయాత్ర

### వీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

అశ్వారావుపేట రూరల్, మే 22 ప్రభాతవార్త:



అశ్వారావుపేట మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణ సమీప నందమూరి నగర్‌లో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, సింధూర లేపన రజిత పుష్పార్చన, లక్ష తమలపాకుల సహస్రనామార్చన, అన్నాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ రక్ష స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాలను భక్తుల జయజయ ధ్వానాల మధ్య మార్మోగింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా హనుమాన్ జయంతి పురస్కరించుకొని హనుమాన్ సేన ఆధ్వర్యంలో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. వందలాది మంది ద్విచక్రవాహన ర్యాలీ జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో అంగరంగవైభవంగా జరిపారు. దీంతో ప్రధాన వీధులు కాషాయి జెండాల మయం అయింది.

## తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా ఎండి వలీపాషా నియామకం

దమ్మపేట, మే 22 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ దమ్మపేట మండల అధ్యక్షుడిగా ఎండి వలీపాషా నియామకం కాబడ్డారు. నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామి దొర ఆధ్వర్యంలో గురువారం మండల టిడిపి కార్యకర్తల సమావేశం మందలపల్లి చౌదరి హెల్పర్ అసోసియేషన్ బిల్డింగ్‌లో జరిగింది. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ చెరుకూరి చలపతిరావులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం విజయవంతం, గ్రామ కమిటీలు నియమాకం, మండల కమిటీ నియమించటం అనే అంశం మీద చర్చించారు. అనంతరం దమ్మపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా ఎండి వలి పాషా, ప్రధాన కార్యదర్శిగా పల్లెల గాంధీ, ఉపాధ్యక్షుడిగా రాయల సూరిబాబు, కార్యనిర్వాహక కార్యదర్శిగా కొండపల్లి కృష్ణమూర్తి, డాక్టర్ రాము, బంధం శ్రీనివాసరావు, కార్యదర్శులుగా వేంపాటి చెన్నారావు, వట్టి రమేష్, కూకలకుంట కోనయ్య, కోశాధికారిగా ఊకే కుమారిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గద్దిపాటి సత్యం, పారుపల్లి వీరభద్రం, మట్టా స్టాలిన్, ములకలపాటి ప్రసాద్, మాదాల శేషగిరిరావు, రాయల పుల్లారావు, చరమళ్ళ శ్రీను, బాల శ్రీనివాసరావు, దొండపాటి చెన్నారావు, కందిమల్ల శ్రీనివాసరావు, వి వెంకటేశ్వరరావు, చిర్ర ధర్మారావు, చక్రపు ప్రసాదు, నినాదపు మధుసూదన్ రావు, నరాల శెట్టి చెన్నారావు, కిషోర్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తప్పవు

**- విత్తనాలకు రసీదు ఇవ్వాలి: ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ**

వైరా,మే22,(ప్రభాతవార్త): విత్తన వ్యాపార నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయించిన నకిలీ విత్తనాలు అమ్మిన చట్టపరంగా వారిపై తప్పవని వైరా వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ అన్నారు. గురువారం వైరా వ్యవసాయ అధికారితో కలిసి వైరాలో రైతువేదిక నందు విత్తన షాపు డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణశ్రీ మాట్లాడుతూ విత్తన డీలర్ తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి విత్తనాలను విక్రయించాలి. విత్తనాలు అమ్మేటప్పుడు రైతుకు తప్పనిసరిగా విత్తనాల బ్యాచ్ నెంబర్ సంబంధించి రసీదు ఇవ్వాలి. ప్రతి డీలర్ విత్తన స్టాక్‌ను ఎప్పటికప్పుడు రిజిస్టర్లు చూపించాలని అన్నారు. అలాకాకుండా నకిలీ విత్తనాలు అమ్మితే జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్న విషయం తెలిసిన వెంటనే సమాచారం అందించాలని ఆమె



అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వాసంతి, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింతనిప్పు వెంకటయ్య, వజినేపల్లి కోటేశ్వరరావు, నగేష్, మేడూరు శ్రీను, ఏలూరు వెంకటేశ్వరరావు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

**- శుభకార్యాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి**

**- పలు బాధిత కుటుంబాలకు పరామర్శ, బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ**

కారేపల్లి మే 22 ప్రభాతవార్త :



రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ తో సంయుక్తంగా కారేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు శుభకార్యాలకు హాజరై, పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా



కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు రమాదేవి దంపతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శాలువాలతో సన్మానించారు. వారింట్లోనే తేనీటి విందు స్వీకరించారు. ముందుగా పాత కమలాపురం శివారు చిమ్మనా తండాలో మాజీ రైతుబంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను నాయక్, బేబీ దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై వినోద్ ప్రియాంక నూతన దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా కారేపల్లి మండల కేంద్రంలో ఇటీవల వివాహం జరిగిన ఓ నూతన వధువును ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న డాక్టర్ సాదిక్ అలీని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జనవరి 5న మృతిచెందిన అమర్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి, వారి కుమారుడు సంతోష్ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సమన్వయంతో జాబ్ మేళాకు సహకరించండి

**- ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

కారేపల్లి, మే 22, ప్రభాతవార్త :

నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే క్రమంలో వైరాలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాకు పంచాయితీలలో అధికారులు నాయకులు సమన్వయంతో పనిచేసి సహకరించాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు, వివిధ రాజకీయ నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ , తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృషితో శనివారం వైరాలో ఏర్పాటుచేసిన జాబు మేళా పై మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అవగాహన కల్పించాలన్నారు .మండల పరిధిలోని నిరుద్యోగులకు తెలియపరిచి జాబు మేళ కు తీసుకురావాలని అన్నారు. ఇంతవరకు ఏనాడు మన సుజాతనగర్, వైరా నియోజకవర్గ పరిధిలో జాబు మెలాను నిర్వహించ లేదన్నారు. వైరాలో జరగబోయే జాబు మేళాను ఎంతో కృషి పట్టుదలతో 80 ప్రైవేటు సంస్థలతో మాట్లాడి ఏర్పాటు చేశామన్నారు చదువుకున్న యువత చెడుదారులు పట్టకుండా ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో



యువతకు ఉద్యోగాలు కల్పించి వారి జీవనోపాధికి కల్పించినట్లు అవుతుందన్నారు. అందుకు మనందరం కలిసికట్టుగా పనిచేసి వైరాలో జరుగు జాబు మేలని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, ఎంపీడీవో జి. సురేందర్, ఎంపీఓ. రవీంద్రప్రసాద్, సిఐ బి. తిరుపతిరెడ్డి, ఐటిడిఏఈ మహేందర్, గ్రామపంచాయతీ సెక్రటరీలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనను విజయవంతం చేయండి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి**

కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్ లో శుక్రవారం ఉదయం 10 గంటలకు స్త్రీ శక్తి టీ స్టాల్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభిస్తారని మండల కాంగ్రె స్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి గు రువారం తెలిపారు. అనంతరం కొండా యిగూడెం సొసైటీ కార్యాలయంలో జీలు గులు, వరి విత్తనాలను రైతులకు ఎమ్మె ల్యే చేతుల మీదుగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖల అధ్య క్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధు లు, యువజన నాయకులు, మహిళా నా యకులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# నరమేధాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలి

తల్లాడ, మే 22, ప్రభాతవార్త



కగార్ ఆపరేషన్‌ని వెంటనే ఆపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా, కల్లూరు డివిజన్ కార్యవర్గ సభ్యులు డి. శ్రీనివాసరావు, తల్లాడ, ఏన్కూరు సంయుక్త మండల కార్యదర్శి కొండె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ ప్రజలు మూల సంపదను దోచుకుంటున్న నేరస్తుల్ని వదిలేసి, ఈ ఆపరేషన్ కగార్‌కి ప్రాధాన్యత ఇవ్వడాన్ని నిరసించాలని వారు ప్రజలకి విజ్ఞప్తి చేశారు. సైనిక బలాలను వెనక్కి రప్పించాలని, ప్రభుత్వం చేయిస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నరమేధాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని వారు పిలుపునిచ్చారు.

# నాలుగు కిలోమీటర్లు పాదయాత్ర చేసిన మహిళలు

తల్లాడ, మే 22, ప్రభాతవార్త



తల్లాడ మండలంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బిల్లుపాడులో ఉన్న హనుమాన్ విగ్రహం వద్ద తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గత మూడు రోజుల నుండి కార్యక్రమం విజయవంతం కోసం విస్తృత ప్రచారం చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లగా ప్రత్యేకంగా తయారుచేసిన కలశంను నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, పొట్టేటి జనార్దన్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి మోసుకుంటూ వెళ్ళగా మహిళలు నినాదాలు చేసుకుంటూ నాలుగు కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా అంజనాపురం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## తల్లాడ గౌడ బజార్‌లో ఘనంగా జయంతి వేడుకలు, అన్నదానం...



తల్లాడ గౌడ బజార్‌లో హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్టా దయానంద్, నంబూరి రామలింగేశ్వరరావు, కాపా సుధాకర్, రాయల రాము, చల్లా నాగులు, వేమిశెట్టి నాగన్న, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మొక్కా బసవయ్య, దగ్గుల రఘుపతిరెడ్డి తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# రైతులకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం: ఏఎంసీ చైర్మన్

**సత్తుపల్లి మే 22 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు పెద్దపీట వేస్తుందని దీనిలో భాగంగా వ్యవసాయ సీజన్ ముందుగానే రైతులకు 50 శాతం సబ్సిడీతో జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామ సొసైటీ పరిధిలోని తుంబురు, కిష్టాపురం,సదా శివునిపాలెం, గ్రామాల్లోని రైతులకు సబ్సిడీపై గురువారం సొసైటీ చైర్మన్ చిలుకుర్తి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీతో అందిస్తున్న జీలుగు విత్తనాలను రైతులు దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని, అలాగే రైతులు దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు నకిలీ వాటిని కొనుగోలు చేసుకోకుండా మంచి విత్తనాలను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



రాగమయి దయానంద్ కి రైతుల తరవున చైర్మన్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంబూరు ,ఏఎంసీ డైరెక్టర్ వినుకొండ కృష్ణ , సొసైటీ సీఈవో వెంకటరత్నం, ఏఈఓ ఆశాజ్యోతి, పంచాయతీ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే నెరవేరిన పేదోడి సొంతింటి కళ...

**- పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే..**

**సత్తుపల్లి మే 22 ప్రభాతవార్త :**

ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేదవాళ్లు సొంత ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే నెరవేరుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అన్నారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో పార్టీ ప్రముఖులు దొడ్డ శ్రీనివాసరావు స్వగృహం వద్ద నిరుపేదలైన 37 మంది లబ్ధిదారులకు గురువారం రాత్రి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక గ్రామాల్లో ఎంతోమంది నిరుపేదలైన కుటుంబాలు వారు గత 10 సంవత్సరాలు నుండిఎదురు చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సహాయ సహకారాలతో సత్తుపల్లి మండలంలో 581 ఇల్లు చేపడుతున్నామని, మండలంలో కొత్తూరును పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయటం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. ఇప్పటివరకు మొదట విడతగా లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేయడం జరిగిందని, రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్ర గా మీగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం



లోనే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, ఇందిరమ్మ పట్టాలు తీసుకున్న వారు సైతం ఈరోజు పండగ వాతావరణంలా జరుపుకుంటున్నారని ఎమ్మెల్యే సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఎస్సై కవిత, పార్టీ ప్రముఖులు గాదె చెన్నారావు చల్లగుల్ల నరసింహారావు తోట సుజలా రాణి, మాజీ సర్పంచి పాకాలపాటి శ్రీనివాసరావు,కొప్పుల ప్రవీణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఇందిరమ్మ లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.

# వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ అందజేత

**పెనుబల్లి, మే 22, ప్రభాతవార్త**



మండల పరిధిలోని అడమిమల్లేలో గ్రామంలో ఇద్దరు వికలాంగులకు, అదే విధంగా మండల పరిధిలోని పాత కారాయిగూడెం తండా కు చెందిన మరో వికలాంగుడికి అలిమ్కో ద్వారా వచ్చిన మూడు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ ను అడవిమల్లేల మాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ గురువారం అందజేశారు. ఒక్కో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ విలువ రూ. 40 వేల వరకు ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా వికలాంగులకు ఈ ట్రై సైకిల్స్ పంపిణీ చేసినట్లు అశోక్‌కుమార్ తెలిపారు. ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ వికలాంగులకు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాదావత్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేంసూర్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**వేంసూర్,మే 22,ప్రభాతవార్త:**



వేంసూర్ సొసైటీ నందు గురువారం రోజు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల దగ్గర పంటకు సంబంధించిన వివరాలు అనుమానాలు ఉంటే వారి దగ్గర పరిష్కరించుకోవాలి అని తెలియజేసి, పంట మార్పిడి, పంట దిగుబడి, ఏ పంట వేస్తే అధిక దిగుబడులు మద్దతు ధర వస్తుంది,అని నిపుణులతో అవగాహన కల్పించారు. అనంతరం పచ్చిరొట్ట విత్తనాలు పానీపూరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ చైర్మన్ గోపాలరావు, శాస్త్రవేత్తలు ,ఏవో, ఎంపీడీవో రాజారాం, ఎర్ర సత్యం, పుచ్చకాయల సోమిరెడ్డి, ఫక్రుద్దీన్, చంటి, కొండలరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు గ్రామ ప్రజలు రాము,రమేష్ బాబు, విజయ్, తిరుపతిరావు, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి తాసిల్దార్ గా సత్యనారాయణ



**సత్తుపల్లి మే 22 ప్రభాతవార్త :**

సత్తుపల్లి తాసిల్దార్ గాపున్నం సత్యనారాయణ ను ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన యోగేశ్వరరావు రిటైర్డ్ కావడంతో ఈ కాళీ ఏర్పడింది. హైదరాబాద్ సిసిఎల్ఏ విభాగంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న పున్నం సత్యనారాయణ ను నియమించడంతో ఆయన గురువారం విధుల్లో జాయిన్ అయ్యారు. ఆయనను కలిసిన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా గ్రామాల్లో నెలకొన్న వివిధ రకాల భూ సమస్యలను పరిష్కరించటానికి నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.




# సత్తుపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు...

**- హాజరైన ఎమ్మెల్యే, రాష్ట్ర ఐడిసి చైర్మన్ ముద్వ....**

**సత్తుపల్లి మే 22 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని ఏంసూర్ రోడ్ లోని మెట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో, అయ్యగారి పేట భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామిని ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా మహిళలు హనుమాన్ చాలిస్ తో భజన పాటలతో ఆలయంలో సందడి నెలకొంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర ఐడిసి చైర్మన్ ముమ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబులు హాజరై స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ మర్యాదపూర్వకంగా వారికి స్వాగతం పలికారు. అనంతరం పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని ఆలయ కమిటీ ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే దంపతులు, ఐ డి సి చైర్మన్ ముమ్వా విజయబాబులు ప్రారంభించగా చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు ఎండి కమల్ పాషా, తదితరులు హాజరయ్యారు. భక్తాంజనేయ స్వామి ఆలయంలో బొంతు మాధవరావు దంపతులు నరుకుల్లా రవి దంపతులు, వల్లభనేని పవన్ ప్రత్యేక పూజలు చేశారు. మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు.



# సైనిక్ ప్రవేశాలలో అర్హత సాధించిన చెవుల రఘునాథ్

**- అభినందించిన గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు**

**కల్లూరు మే 22, ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా ఏప్రిల్ 5వ తారీఖున నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ నగర్ కి చెందిన చెవుల నరేష్, భూలక్ష్మి దంపతుల కుమారుడు చెవుల రఘునాథ్ కు ఆల్ ఇండియా సైనిక్ ప్రవేశ పరీక్షలో 154 మార్కులు సాధించి విజయనగరం కోరుకొండ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కు అర్హత పరీక్షకు ఎంపిక అయినందుకు గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమ కుమారుడు అర్హత సాధించడం పట్ల కోచింగ్ సెంటర్ నిర్వాహకులకు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. సైనిక్ స్కూల్ ఫలితాల్లో అర్హత పరీక్షకి అర్హత సాధించడంతో మండల ప్రజలు, స్థానిక అంబేద్కర్ వాసులు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటులను పారదర్శకంగా నిర్వహించాలి

**-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు**

**నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త):**

2025-2026 విద్యా సంవత్సరంకు గాను ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటును పాదర్శకంగా నిర్వహించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంగళరావు ప్రభుత్వాని డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపలి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల టిపిటిఎఫ్ కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి వెంగళరావు మాట్లాడుతూ 2024-2025 విద్యా సంవత్సరంలో చేపట్టినటువంటి ఉపాధ్యాయుల సర్దుబాటు ఖాళీగా ఉన్నటువంటి పాఠశాలలో సర్దుబాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఆతర్వాత ఆఖాళీల స్దానంలో ఉపాధ్యాయుల ప్రమోషన్స్, డిఎస్సీ-2024తో ఖాళీలు నింపబడ్డాయన్నారు. కానీ నేటికి కూడా డిప్యూటేషన్ పై వెళ్ళినటువంటి ఉపాధ్యాయులు వారి మాతృ స్దానానికి వెళ్ళలేదన్నారు. అలా వెళ్ళక పోవడం వలన ఒకే పాఠశాలలో ఒక సబ్జెక్టు ఇద్దరు ఉపాధ్యాయులు పని చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఈ పరిస్దితుల దృష్ట్యా ప్రస్తుత విద్యా సంవత్సరంకు డిప్యూటేషన్ పై ఉన్న ఉపాధ్యాయులను వారి మాతృ స్దానానికి పంపిన తర్వాతనే ఉపాధ్యాయుల సర్దుబాటును పారదర్శకంగా జరపాలని ఆయన జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. అలాగే, విద్యా



సంవత్సరం ప్రారంభమైన నాటి నుంచి పాఠశాలలో స్కావెంజర్ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, 2024 నవంబర్ సంవత్సరంలో ఉపాధ్యాయులు పాల్గొన్న కులగణన సర్వేకు సంభందించిన రెమ్యూనిరేషన్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల టిపిటిఎఫ్ అధ్యక్షుడు బి.రామారావు, కార్యదర్శులు చీనా, కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి.రామారావు, అనీల్, కార్యవర్గ సభ్యులు బి.నాగేశ్వరరావు, జ్యోతిర్మయి, జ్యోతి, వీరబాబు, జి.నాగేశ్వరరావు, సురేష్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త):**

హనుమత్ జయంతిని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి మండలం లోని వివిద రామాలయంలలోను, శ్రీఆంజనేయస్వామి దేవాలయంల లోను హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి గ్రామం లోని శ్రీకోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలోను, శ్రీబైరాగిగుట్ట ఆంజనేయస్వామి దేవాలయం నందు ఆదేవస్దానం భక్తబృందం ఆధ్వర్యంలోను, రామాలయం నందు కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలోను హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ భక్తులు భక్తితన్మయత్వంతో చేసిన నినాదాలు ఆయా దేవాలయాల ప్రాంగణంలో మారుమ్రోగాయి. శ్రీఆంజేయస్వామికి పంచామృత అభిషేకాలు, మల్లెపూలు, తమలపాకులతో సమస్త నామార్చనలు అర్చకులు నిర్వహించారు. శ్రీబైరాగిగుట్ట ఆంజనేయస్వామి దేవాలయం నందు నవర్చలా హనుమత్ కళ్యాణంను అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ వేల్పుల సత్యనారాయణ, పార్వతి దంపతుల



జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు దాతలు వేల్పుల గోపీనాథ్, జివిఆర్కే ప్రసాదు, బొల్లు శ్రీనివాసరావులు దాదాపు వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేసారు. అలాగే, కొత్తకొత్తూరు, ముజ్జుగూడెం, నాచేపల్లి, మంగాపురంతండా, రాజారామ్‌పేట, ఆరెగూడెం, కొరట్లగూడెం, రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామాలలోని దేవాలయాలలో హనుమత్ జయంతి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్ధ,ప్రసాదాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెటా జిల్లా అధ్యక్షుడుగా మారగాని ఏకగ్రీవంగా ఎన్నిక

**నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త):**

సెటా (స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడుగా పైనంపల్లి గ్రామంకు చెందిన మారగాని లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గురువారం ఖమ్మం నగరం లోని ఒక ప్రయివేట్ పాఠశాలలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల సంఘం సమావేశం జరిగింది. ఈ



సమావేశంలో సంఘం జిల్లా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి కార్యదర్శిగా కోనేని శ్రావణినాయుడు, ఉపాధ్యక్షులుగా వి.వీరన్న, కోశాధికారిగా వై.సూరయ్య, సంయుక్త కార్యదర్శిగా పి.నరేష్, గౌరవ సలహాదారులుగా ఈ.నరేష్, ఎం.కృష్ణయ్య, ఎన్.మహేష్, ఎం.చంద్రావతి, రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎం.శివకుమార్, టి.రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# మద్యం కోసం వచ్చిన వ్యక్తులపై బెదిరింపులకు పాల్పడుతున్న కనకదుర్గా వైన్స్ సిబ్బంది.!

**- ఏడు గంటలకే వైన్ షాప్ మూస్తాం అంటున్న క్యాషియర్ ఎస్.కె పాషా**

**తిరుమలాయపాలెం, మే 22(ప్రభాతవార్త) :**

దమ్మాయిగూడెం కనకదుర్గ వైన్స్ షాపులో క్యాషియర్ గా పనిచేస్తున్న ఎస్.కె పాషా అనే యువకుడి ఆగడాలు రోజు రోజుకీ ఎక్కువై పోతున్నాయి. మద్యం కోసం వచ్చిన వ్యక్తులకు అడిగిన మధ్యాన్ని ఇవ్వకపోగా తిరిగి వాళ్ళపై బెదిరింపులకు పాల్పడుతున్నాడు. గతంలో అనేక సార్లు అతనిపై ఎక్సైజ్ అధికారులతో పాటు యజమానులకు కూడా ఫిర్యాదు చేయగా, అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అతని ఆగడాలకు హద్దు లేకుండా పోతుంది. బుధవారం కుసుమంచి మండలానికి చెందిన ఐదుగురు యువకులు పిండిప్రోలు గ్రామంలో ఓ వివాహ వేడుకకు హాజరైన అనంతరం తిరిగి ఇంటికి పోతుండగా, దమ్మాయిగూడెం లోని కనకదుర్గ వైన్స్ కు వెళ్లి, క్యాష్ కౌంటర్లో ఉన్న ఎస్.కె పాషా ను మద్యం అడగా అతను అడిగిన మద్యం ఇవ్వకపోగా, బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అంతేకాకుండా షాప్ మూసే సమయం అయిందని, మీకు మద్యం కావాలా? వద్దా? అంటూ వాళ్లపై మాటల దాడికి దిగాడు తెలిపారు. ఏడు గంటలకే షాపు ఎలా మూస్తారు అని వారు అడగగా, నా ఇష్టం వచ్చిన సమయానికి మూస్తా మీరెవరు నన్ను అడగటానికి అంటూ, వారిపై బెదిరింపులకు పాల్పడ్డాడన్నారు. కేవిఫ్ పీర్లతోపాటు మరో నాలుగు ఐదు రకాల మద్యం అడగగా ఏది కూడా లేదని లేదని చెప్పి బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారని వారు తెలిపారు. ఈ సంఘటనను మొత్తం సదరు యువకులు వాళ్ళ చరవాణిలో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, ఆ వీడియో కాస్త వైరల్ గా మారింది. ఇంత జరుగుతున్నా, సంబంధిత ఎక్సైజ్ అధికారులు నిద్రమత్తును విడడం లేదు.! ఇప్పటికైనా అధికారులు స్పందించి సమయపాలన పాటించకుండా, ఇష్టానుసారంగా వైన్ షాపుని నడుగుతున్న యజమానులపై, మద్యానికి వచ్చిన కస్టమర్లపై బెదిరింపులకు పలుతున్న ఎస్ పాషా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.







# పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, మే 21(ప్రభాతవార్త):**



బిఆర్ఎస్ పార్టీ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తిరుమలాయపాలెం మండలంలో చంద్రు తండా గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ సోదరుడు జయందర్ మరియు లక్ష్మి కీర్తి లు ఇటీవల వివాహం చేసుకుగా, వారి నివాసంలో కలిసి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. పైనంపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం, దుస్సా రవి,విజయ కుమార్తె,కుమారుడికి నిర్వహించిన నూతన పట్టువస్త్రాల అలంకరణ వేడుకలో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏలూవారిగూడెం గ్రామానికి చెందిన గుగులోతు శ్రీనునాగమ్మ దంపతుల కుమార్తె, శ్రీలత మరియు సతీష్‌ల వివాహానికి హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే తాళ్ళచెరువు గ్రామానికి చెందిన జోగుపర్తి ప్రసాద్ మృతి చెందాగా వారి దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షుడు బానోత్ రవి (ఆర్మీ రవి) మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంచా నాయక్, గ్రామ శాక అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, రమేష్, షేక్ చందు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ

**నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త):**



రాజారామ్‌పేట గ్రామంకు చెందిన కుండా సీతయ్య, నాగమణి దంపతుల కుమార్తె హేమ వివాహ మహోత్సవంకు గురువారం హాజరైన పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే, అదే గ్రామంలో శ్రీఆంజనేయస్వామి విగ్రహం వద్ద జరుగుతున్న హనుమత్ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. అంతేకాక, చెరువుమాధారం గ్రామానికి చెందిన పోతుల బ్రహ్మం, అంజమ్మ దంపతుల కుమార్తె హేమలత వివాహ మహోత్సవంను పురస్కరించుకుని ముందస్తుగా కందాళ ఉపేందరరెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. అలాగే, అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన సూరేపల్లి దానయ్య మృతిని పురస్కరించుకుని కందాళ ఉపేందరరెడ్డి మృతుడి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు సూరేపల్లి దానయ్య చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కుండా శ్రీనివాసరావు, కమదన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాలధారులతో కిక్కిరిసిన భద్రగిరి







**-గోదావరి నదీ వద్ద భారీ సంఖ్యలో భక్తుల పుణ్యస్నానాలు**

**-ప్రత్యేక ఏర్పాట్లు గావించిన దేవస్థాన యంత్రాంగం**

**-మనోహరంగా రామయ్య కళ్యాణం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చక స్వాములు ఉదయమే 3 గంటలకు ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయస్వామి వారికి విశేష అభిషేకం, తపాలపాకులతో అష్టోత్తరం వంటి క్రతువులను వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే రామయ్య దర్శనానికి దేవస్థానంకు భక్తులు, హనుమాన్ మాలధారులు పోటెత్తారు. బుధవారం సాయంత్రానికి మాలధారులు భద్రాద్రికి చేరుకోగా పలు కూడళ్ళలో బస చేసి ఉదయమే పవిత్ర గోదావరి నదీ పుణ్యస్నానం ఆచరించారు. గోదావరి నదీ తీరం వద్ద భజన కార్యక్రమాలు, ఆంజనేయస్వామి వారి భక్తి గీతాలు పఠించారు. అనంతరం దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకుని గోపురం ఎదురుగా గల ఆంజనేయస్వామి వారి సన్నిధిలో తమ ఇరుముళ్ళను సమర్పించారు. అదేవిధంగా దేవస్థాన యంత్రాంగం మాలదారులకు ఉచిత దర్శనాన్ని ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ముందు నుంచే కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేపట్టారు. గోదావరి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సైతం చోటుచేసుకోకుండా లోతును అంచనా వేసి గజ ఈతగాళ్ళచే ఐరన్‌మెస్‌లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం అదనపు క్యూలైన్, ప్రసాద కౌంటర్లను ఏర్పాటు చేశారు. భక్తుల రాకతో దేవాలయ పురవీధులన్ని జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ ... రామలక్ష్మణ జానకీ జై బోలో హనుమాన్ కీ అనే నామస్మరణతో మారుమ్రోగింది. లక్షన్నర లడ్డూ ప్రసాదాలను భక్తులకు అందుబాటులో ఉంచారు. అదేవిధంగా సాయంత్రం స్వామి వారికి తిరువీధి సేవ నిర్వహించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం వాటిల్లకుండా ట్రాఫిక్ పోలీసులు ప్రధాన కూడళ్ళలో విధులు నిర్వర్తించి సేవలు అందించారు.

**-మనోహరంగా రామయ్య కళ్యాణం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం గురువారం మనోహరంగా సాగింది. శ్రీస్వామి వారి అంతరాలయం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా అర్చకుడు అమరవాది మధుసూదన్ ఆచార్యులు శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ఎట్టకేలకు పంచాయతీ పెండింగ్ బిల్లులకు మోక్షం

**ఆగస్టు 2024 వరకు మాత్రమే నిధులు విడుదల**

**రెండున్నర సంవత్సరాల తర్వాత రూ.153 కోట్లు రిలీజ్**

**పంచాయతీ ఎన్నికల ముందు బిల్లులు చెల్లింపుపై కాంగ్రెస్ దృష్టి**




**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల ముందు పంచాయతీల పెండింగ్ బిల్లులపై కాంగ్రెస్ సర్కారు దృష్టి సారించింది... సుమారు రెండున్నర సంవత్సరాల తర్వాత పెండింగ్ బిల్లులను విడుదల చేసింది.... అది కూడా ఆగస్టు 2024 వరకు ఉన్న బిల్లులను మాత్రమే చెల్లించేందుకు సిద్ధమైంది... రూపాయలు 153 కోట్ల రూపాయలు గురువారం విడుదల చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది... 9990 బిల్లులు ఒకేరోజు క్లియర్ చేసినట్లు ప్రకటించారు... అయితే ఇదంతా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన నిధుల ముచ్చట ... మన ఉమ్మడి జిల్లా విషయానికి వస్తే సుమారు 12 కోట్లు వరకు వచ్చి ఉండవచ్చు.... ఇదిలా ఉంటే ఎస్డిఎఫ్ కింద చేసిన పనుల బిల్లులకు కూడా రూ. 85 కోట్లు విడుదల చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే కోట్లది రూపాయల గ్రామపంచాయతీ బిల్లులు పెండింగ్ పడిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందే దాదాపు సంవత్సరం పాటు బిల్లులన్నీ పెండింగ్లో ఉన్నాయి. కాగా కాంగ్రెస్ వచ్చిన తర్వాత కూడా ఏడాది దాటిన తర్వాత ఎట్టకేలకు కొంతమేర పెండింగ్ బిల్లులను గురువారం విడుదల చేసింది. గురువారం విడుదలైన పెండింగ్ బిల్లులకు సంబంధించిన నిధుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సుమారు 22 కోట్ల రూపాయలు , వచ్చినట్లు సమాచారం. గ్రామీణ స్వపరిపాలన కింద కెసిఆర్ ప్రభుత్వం తండాలను కూడా గ్రామపంచాయతీలుగా ప్రకటించిన విషయం తెలిసిందే. వాటితో కలిపి ఖమ్మం జిల్లాలో 584 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వాటిలో దాదాపు 174 గ్రామపంచాయతీలకు సొంత భవనాలు కూడా లేవు, ఆయా పంచాయతీలు అద్దె భవనాల్లోనే పరిపాలన కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 గ్రామపంచాయతీలు ఉన్నాయి మొత్తం ఉమ్మడి జిల్లాలో 1065 గ్రామపంచాయతీలు ఉన్నాయి . వాటి అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి గ్రాంట్లు రూపంలో నిధులు రానప్పటికీ కొంతమంది సర్పంచులు అప్పులు చేసి మరి అభివృద్ధి పనులు చేశారు. ఆయా పనులకు సంబంధించిన బిల్లులు రాక కొంతమంది సర్పంచులు నానా అవస్థలు పడడమే గాక సొంత ఆస్తులను తాకట్టు పెట్టడం, లేక విక్రయించి మరి ఆ అప్పులు తీర్చినట్లు కూడా ప్రచారంలో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఇప్పటికైనా ప్రభుత్వం కొంతవరకైనా నిధులను విడుదల చేసి గ్రామపంచాయతీలకు ప్రాణం పోసినట్లు అయిందని కొంతమంది మాజీ సర్పంచులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే సర్పంచ్ సంగం నాయకుడు ఒకరు మాట్లాడుతూ నిధులు విడుదలైనట్టు ప్రభుత్వం ప్రకటించిన ప్పటికీ అందుకు సంబంధించిన స్పష్టమైన జీవో ఏది రాలేదని ప్రభాత వార్తతో అన్నారు. నిధులకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా జిల్లా పంచాయతీ అధికారిని ఫోన్లో అందుబాటులో లేరు.గ్రామపంచాయతీలో పాలన అరకొర నిధులు నిధులతో సాగుతుందని కొందరు పేర్కొంటున్నారు. నిధుల కొరత గ్రామపంచాయతీలకు ఇబ్బందికరంగా మారింది అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనుండటంతో రాజకీయ పార్టీలన్నీ ఆ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ కూడా ఈసారి జరిగే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక పంచాయతీలు గెలుచుకొని సత్తా చాటాలని వ్యూహరచన చేస్తుండగా ప్రభుత్వం అందుకు అనుగుణంగా పంచాయతీ పెండింగ్ బిల్లులను కొంత మేరకు గురువారం విడుదల చేసింది. కాగా ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ ఇప్పటికే గ్రామ పంచాయతీల స్థాయిలో అనేక సభలు సమావేశాలు నిర్వహించి ఎన్నికలకు తమ శ్రేణులను సమాయత్తం చేసింది. ఇక బిజెపి వామపక్ష పార్టీలు కూడా తమ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నాయి.

## రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, మే 22 - ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా ఉన్న రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం జల్ సంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మించడానికి చేపట్టవలసిన చర్య గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రహదారి వెంట ఇంకుడు గుంతలు ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వర్షపు నీరు నేలలోకి ఇంకి భూగర్భ జల మట్టం పెరుగుతుంది, తద్వారా నీటి కొరత సమస్య పరిష్కారం అవుతుందని అలాగే రహదారులపైన నీరు నిల్వకుండా రోడ్ల పాడైపోకుండా ఉంటాయి అని అన్నారు. ఇంకుడు గుంతలు రోడ్ల పక్కన, వర్షపు నీరు నిల్వడానికి ఎక్కువ అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గ్రామ, మండలం మరియు జిల్లాస్థాయిలో మార్కింగ్లు పెద్ద ఎత్తున చేయాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మార్కింగ్ చేసిన ప్రదేశాలలో జెసిబి ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఏఈ ల పర్యవేక్షణలో ఇంకుడు గుంతలను త్రవ్వాలన్నారు. అనంతరం స్థానికంగా దొరికే చిన్న రాళ్లను గుంతలో నింపాలన్నారు. రానున్న వర్షాకాలంలో చుక్క వర్షపు నీరు కూడా వృధా కాకుండా భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన పద్ధతిలో చేపట్టాలని వర్షపు నీరు గుంతలోకి చేరే విధంగా మాత్రమే నిర్మాణం ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇంకుడు గుంత నిర్మాణం అనంతరం త్రవ్విన మట్టిని అలా వదిలేయడం ద్వారా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి ఎటువంటి ఉపయోగం ఉండదని, కాబట్టి ఇంకుడు గుంత నిర్మించిన వెంటనే మట్టిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జెల్ సంజయ్ జెన్ భాగి దారి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. దేశంలోనే జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని ఇంకా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి మొదటి స్థానంలో నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.